కర్నూలు | నంద్యాల
వార్త
26 ఏప్రిల్, 2025 శనివారం పేజీలు 4

## సిబిఎన్ బ్రాండ్‌తో ఉక్కురంగంలో పెట్టుబడులు : మంత్రి టీజీ భరత్




**కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** ఉక్కురంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆంధ్రప్రదేశ్‌లో మంచి అవకాశాలు ఉన్నాయని రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం, ఫుడ్‌ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ చెప్పారు. భారత ఉక్కు మంత్రిత్వశాఖ మరియు ఫిక్కి ఆధ్వర్యంలో ముంబాయిలోని బాంబే ఎగ్జిబిషన్ సెంటర్ ఇండియా స్టీల్ 2025 పేరుతో ఉక్కురంగంపై 6వ అంతర్జాతీయ సమావేశం జరిగింది. కార్యక్రమంలో ఏపీ పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ బృందం పాల్గొంది. ఈ ఎగ్జిబిషన్‌లో పాల్గొనేందుకు దేశ విదేశాల నుండి పెద్ద పెద్ద స్టీల్ కంపెనీల ప్రతినిధులు వచ్చారు. ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకువచ్చేందుకు ఏపీ ప్రభుత్వం కృషిచేస్తున్నట్లు మంత్రి టీజీ పేర్కొన్నారు. ఎగ్జిబిషన్‌లో భాగంగా రాష్ట్రమంత్రి టీజీ అధ్యక్షతన సన్‌రైజ్ ఆంధ్రప్రదేశ్ అపార అవకాశాలు పేరుతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో కేంద్ర భారీ పరిశ్రమలు అండ్ ఉక్కుశాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, కేంద్ర ఉక్కు మంత్రిత్వశాఖ జాయింట్ సెక్రెటరీ సంజయ్ రాయ్, ఏపీ పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్ యువరాజ్, ఈవై మోడరేటర్ వినాయక్ విపుల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ కంపెనీ ప్రతినిధులతో మంత్రి టీజీ భరత్ ముఖాముఖీగా మాట్లాడారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు వున్న అపార అవకాశాలపై వారితో సుదీర్ఘంగా చర్చించారు. అప్పట్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వున్న చంద్రబాబు నాయుడు దూర దృష్టితో హైదరాబాద్ ఇప్పుడు మహానగరంగా అభివృద్ధి చెందిన విషయాన్ని పెట్టుబడిదారులతో పంచుకున్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం సిఎం చంద్రబాబు కంకణం కట్టుకున్నారన్నారు. కేవలం సిబిఎన్ బ్రాండ్‌తో ఏపీకి పెట్టుబడిదారులు తరలివస్తున్నారని చెప్పారు. విజన్2029 స్వర్ణాంధ్ర విజన్-2047 లక్ష్యాలు పెట్టుకొని సిఎం చంద్రబాబు పనిచేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యేందుకు పెట్టుబడి దారులు ముందుకు రావాలని కోరారు.

## హెల్త్ వర్సిటీ వీసిగా.. బాధ్యతలు స్వీకరణ

**: గవర్నర్ సమక్షంలో బాధ్యతలు తీసుకున్న డాక్టర్ చంద్రశేఖర్**



**కర్నూలు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ వైస్ ఛాన్సలర్ గా డాక్టర్ చంద్రశేఖర్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ సమక్షంలో ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యరంగంలో తనకున్న మేధస్సు, అనుభవాన్ని పూర్తిగా యూనివర్సిటీ అభివృద్ధికి ఉపయోగిస్తా అన్నారు. వైద్య విద్యను మరింత అభివృద్ధి పరిచే దిశగా చర్యలు తీసుకొని... రాష్ట్ర ప్రభుత్వ ఖ్యాతిని మరింత విస్తరింప చేస్తానన్నారు. తనకు వీసీగా అవకాశం ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ నమ్మకాన్ని నిలబెట్టే విధంగా పని చేస్తానని డాక్టర్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఏది ఏమైనా తనకు వచ్చిన అవకాశాన్ని రాష్ట్ర ప్రజల కోసం ఉపయోగిస్తానని ఆయన వివరించారు.



## దారుణ.. హత్య..!

**- అనుమానస్పద స్థితిలో వైసీపీ నాయకుడు దారుణ హత్య...**

**- బర్రెలు కాసేందుకు వెళ్లి హత్యకు గురైన వైసీపీ నాయకుడు**



**హాలహర్వి, ఏప్రిల్25, ప్రభాతవార్త:** మండలంలోని అమృతాపురం గ్రామంలో వైసీపీ నాయకుడు అనుమానస్పద స్థితిలో దారుణ హత్యకు గురయ్యాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు.. అమృతాపురం గ్రామానికి కమ్మ పెద్ద వెంకటేష్(50) శుక్రవారం ఉదయం బర్రెలు కాసేందుకు బర్రెలు తోలుకుని పొలానికి వెళ్లాడు. అయితే సాయంత్రం 6 గంటలైనా పెద్ద వెంకటేష్ ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పొలాల్లోకి వెళ్లి చూశారు. అక్కడ వెంకటేష్ వరి పంట పైరులో శవమై కనిపించాడు. పెద్ద వెంకటేష్ ఒంటిపై రక్తక మరకలు, గాయాలై ఉన్నాయి. దీంతో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసి ఉంటారని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పెద్ద వెంకటేష్ గ్రామంలో చాలా మందికి అప్పులు ఇచ్చాడు. అప్పు తీసుకున్న వారు హత్య చేశారా లేక ఎవరైనా ప్రత్యర్థి వర్గం వారు హత్య చేశారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. విషయం తెలుసుకున్న హాలహర్వి ఎస్ఐ చంద్ర చేరుకున్నారు. మృతదేహాన్ని పరిశీలించారు. వెంకటేష్ ఒంటిపై దెబ్బలు ఉండడంతో ఇది హత్యగానే భావిస్తున్నట్లు తెలిపారు. వెంటనే పోస్టు మార్టం నిమిత్తం ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పెద్ద వెంకటేష్ హత్యతో అమృతాపురం గ్రామంలో విషాధఛాయలు అలుము కున్నాయి. అమృతాపురం గ్రామంలో పోలీసులు పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేశారు. మృతుడికి భార్య సరోజమ్మ, ఇద్దరు ఆడ పిల్లలు, ఒక కుమారుడు ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. పెద్ద వెంకటేష్ వైఎస్సార్సీపీ పార్టీలో కీలకంగా ఉన్నారు. పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశాడు. స్థానిక సంస్థల ఎన్నికల్లో, ఎమ్మెల్యే ఎన్నికల్లో కూడా పార్టీ అభ్యర్థుల గెలుపుకు ఆయన ఎంతో కృషి చేశాడని ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి తెలిపారు. వెంకటేష్ మృతి పార్టీకి తీరని లోటని వాపోయారు. బాధితా కుటుంబానికి ఎమ్మెల్యే ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## చిత్తడినేలల సంరక్షణకు చర్యలు చేపట్టండి

**- జిల్లా కలెక్టరు రాజకుమారి గణియా**

**నంద్యాల, ఏప్రిల్ 25, ప్రభాతవార్త ప్రతినిధి** చిత్తడినేలలను గుర్తించి వాటి పరిరక్షణకు చర్యలు తీసుకోవాలనిఇ జిల్లా కలెక్టరు జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా వెట్‌ల్యాండ్(చిత్తడినేలల పరిరక్షణ)కమిటీ సమావేశం జిల్లా కలెక్టరు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింటుకలెక్టరు విష్ణుచరణ్, డిఆర్ఓ రామునాయక్, డిఎఫ్ఓ నాగమునేశ్వరి, ఆర్‌డిఓలు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న చిత్తడినేలలను గుర్తించి వాటి పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీచేసిన నేపథ్యంలో తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో 519 చిత్తడి నేలలను గుర్తించి వాటిని గ్రైండ్ ట్రూతింగ్ చేశామని, ఇందులో 10 అటవీశాఖ పరిధిలో, ఇతర ప్రాంతాల్లో 509 చిత్తడి నేలలను సంబంధిత అధికారులు సంరక్షించాలని కలెక్టరు ఆదేశించారు. ప్రభుత్వ భూముల్లో ఉన్న చిత్తడిభూములను గుర్తించి నోటిఫికేషన్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టరు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి సూచించిన ప్రొఫార్మాలో వివరాలు నింపి పంపాలని ఆర్‌డిఓలను కలెక్టరు ఆదేశించారు.



## నైపుణ్యాభివృద్ధికి ఆన్ లైన్ తరగతులు : జిల్లా కలెక్టర్



**కర్నూలు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** జిల్లాలో ఈ నెల 25 నుండి మే 28 వరకు 8 నుండి 12వ తరగతి విద్యార్థులకు ఉచిత ఆన్లైన్ శిక్షణ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా పేర్కొన్నారు.. శుక్రవారం జిల్లా యువజన సంక్షేమ శాఖ,సెట్కూరు జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో 8 నుండి 12వ తరగతి విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలోని వర్చువల్ స్టూడియో లో నిర్వహిస్తున్న ఉచిత ఆన్లైన్ మాస్టర్ క్లాస్ శిక్షణా తరగతులను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 25 నుండి మే28 వరకు నైపుణ్య ఐఏఎస్ కోచింగ్ అకాడమీ సహకారం తో 8 వ తరగతి నుండి 12వ తరగతి విద్యార్థుల కొరకు కెరీర్ గైడెన్స్, మరియు నైపుణ్య అభివృద్ధి శిక్షణ తరగతులను వర్చువల్ విధానం ద్వారా నిర్వహిస్తున్నామని తెలిపారు.. విద్యార్థులు పై తరగతుల్లో ఏ సబ్జెక్టు ఎంచుకోవాలి, తమకు ఏది అనుగుణంగా ఉంటుంది అని విశ్లేషించుకోవడంతో పాటు జనరల్ నాలెడ్జ్, వివిధ అంశాల్లో నైపుణ్యం పొందేందుకు ఈ తరగతులు ఎంతగానే ఉపయోగపడతాయని కలెక్టర్ పేర్కొన్నారు..జిల్లాలో విద్యార్థులు అందరూ ఈ శిక్షణా తరగతులను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్రం లో మొట్ట మొదటిసారిగా జిల్లాలో విద్యార్థుల కొరకు వర్చువల్ తరగతులు ప్రారంభించామని కలెక్టర్ గుర్తుచేశారు. వర్చువల్ తరగతుల నిర్వహణ ద్వారా జిల్లాలో హిందీ ఉపాధ్యాయుల కొరత ఉన్నప్పటికీ పదవ తరగతి లో హిందీ సబ్జెక్టులో 99 శాతం పాస్ అయ్యారని కలెక్టర్ తెలిపారి..పదవ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులకు వర్చువల్ స్టూడియో ద్వారా సోమవారం నుంచి రెమిడియల్ తరగతులు, విషయ నిపుణులచే ఆన్లైన్ లో బోధన నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లా విద్యా శాఖాధికారి శామ్యూల్ పాల్ మాట్లాడుతూ ఉచిత ఆన్లైన్ శిక్షణ కు సంబంధించి లింక్ వివరాలు క్లాస్ టీచర్ ద్వారా విద్యార్థులకు షేర్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెట్కూరు సీఈఓ డా. వేణుగోపాల్, నైపుణ్య ఐఏఎస్ అకాడమీ ఛైర్మన్ కృష్ణ, విషయ నిపుణులు పాల్గొన్నారు.

## కలిసిమెలసి పార్టీ అభివృద్ధికి కృషి చేద్దాం

**- హత్యరాజకీయాలను కూటమి ప్రభుత్వం ప్రోత్సహించదు**

**- ఆలూరు టిడిపి ఇంచార్జి వీరభద్రగౌడ్**




**ఆలూరు రూరల్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త** కలిసిమెలసి టిడిపి అభివృద్ధికి పనిచేద్దామని ఆలూరు టిడిపి ఇంచార్జ వీరభద్రగౌడ్, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ గుమ్మనూరునారాయణలు కోరారు. శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కారవేదిక కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వినతులు పరిశీలించి పరిష్కారమార్గం కోసం సంబంధిథ అధికారుల దృష్టికి తీసుకువెళ్తామన్నారు. కూటమి ప్రభుత్వంపై ఎంఎల్‌ఏ విరూపాక్షి విమర్శలు తగవన్నారు. హత్యా రాజకీయాలను కూటమి ప్రభుత్వం ప్రోత్సహించదన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా ప్రతి కార్యకర్త చూడాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు డిఎస్‌సి ద్వారా 16వేల పైబడి ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ విడుదల చేశారన్నారు. పాఠశాలలు ఆరంభం అయ్యాక ముఖ్యమంత్రి చంద్రబాబు తల్లికి వందనం అమలు చేస్తారన్నారు. పార్టీలో చిన్న విబేధాలు ఉంటే కుటుంబసభ్యుల్లాగా సామరస్యంగా పరిష్కరించుకునేందుకు సహకరించాలని వారు కోరారు.


## శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి సారించిన పోలీసులు

**-విస్తృతంగా కార్డెన్ సెర్చ్ తనిఖీలు**



**కల్లూరు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అదేశాల మేరకు డిఎస్పీ బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో కర్నూలు సబ్ డివిజన్ సిఐలు, ఎస్ఐలు, స్పెషల్ పార్టీ ఆర్మ్డు పోలీసులు బృందాలుగా ఏర్పడి ముజఫర్ నగర్‌లో కార్డెన్ సెర్చ్ అపరేషన్ నిర్వహించారు. పాత నేరస్థులు, రౌడీషీటర్స్, అనుమానితులు, ట్రబుల్ మాంగర్స్, సమస్యాత్మక వ్యక్తుల ఇళ్ళను మొదలుగు వారి ఇళ్ళల్లో తనిఖీలు నిర్వహించి డ్రోన్‌కెమెరాలతో గట్టి నిఘా ఉంచారు. వాహన పత్రాలు సరిగా లేని 19 బైక్‌లు, 3 ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. ఏవరు చట్ట వ్యతిరేక కార్యకలాపాల జోలికి వెళ్లరాదని నేరాలుచేసే వారి నుంచి ఎప్పటికప్పుడు సమాచారాన్ని స్థానిక పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈకార్డెన్ సెర్చ్ అపరేషన్ తనిఖీల్లో కర్నూలు పట్టణ సిఐలు మదుసూధన్ గౌడ్, మన్సురుద్దీన్, శ్రీధర్, నాగశేఖర్, ఎస్ఐలు, 15 మంది స్పెషల్ పార్టీ బృందాలు, డ్రోన్ కెమెరా మరియు హోంగార్డులు పాల్గొన్నారు.

## సంగమేశ్వరుని దర్శించుకున్న జాయింట్ కలెక్టర్



**కొత్తపల్లె, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** సప్తనది సంగమేశ్వర పుణ్యక్షేత్రాన్ని శుక్రవారం జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ముందుగా ఆలయ పురోహితులు తెలకపల్లి రఘురామశర్మ పూర్ణకుంభంతోస్వాగతం పలికారు. అనంతరం వేపదారు శివలింగానికి జలాభిషేకం, పుష్పార్చన, కుంకుమార్చన వంటి విశేషపూజలు నిర్వహించారు. వీరి వెంట కొత్తపల్లి తహశీల్దార్ ఉమారాణి, డిప్యూటి తహశీల్దార్‌లు పెద్దన్న, ఆరుణ, విఆర్వో వేణుగోపాల్ ఉన్నారు.

## మాదక ద్రవ్యాల నియంత్రణకు చర్యలుజిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా..

**: మత్తు పదార్థాల వినియోగం, గంజాయి సాగు, అమ్మకంపై చర్యలుఎస్పీ విక్రాంత్ పాటిల్**






**కర్నూలు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నార్కోటిక్స్ కో ఆర్డినేషన్ సమావేశాన్ని నిర్వహించారు. గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల వాడకం, నియంత్రణ చర్యలపై సమావేశంలో చర్చించారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీ ల్లో విస్తృత ప్రచారం చేయాలని అధికారులను ఆదేశించారు..గంజాయి మొక్కలు తినిపిస్తే ఎద్దులకు బలం వస్తుందని పొలాల్లో సాగు చేస్తున్నట్లు తెలిసిందని ఎస్పీ తెలుపగా, విలేజ్ అగ్రికల్చర్ అధికారులు, హార్టికల్చర్ అధికారులతో పొలాల్లో గంజాయి సాగుపై వెతికించాలని కలెక్టర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు.. అలాగే అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి, గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలన్నారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం, గంజాయి సాగు, అమ్మకం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు..ఎద్దులకు తినిపిస్తే బలమని మిరప పంట మధ్యలో గంజాయి సాగు చేస్తున్నారని తెలిసిందని, వ్యవసాయ శాఖ అధికారులు గంజాయి సాగు చట్టపరంగా నేరం అనే విషయం పూర్తిగా అర్థమయ్యేలా రైతులకు అవగాహన కల్పించాలని ఎస్పీ జిల్లా వ్యవసాయ శాఖ అధికారికి సూచించారు.. కర్నూలు ఆదోని ఎమ్మిగనూరు పట్టణ ప్రాంతాల శివార్లలో ముళ్ళ పొదలు, పాడుపడిన భవనాలు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని, చీకటి లేకుండా వీధిలైట్లు వేయించాలని ఎస్పీ మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు. పోలీస్ శాఖ తో పాటు ఇతర శాఖల అధికారులు 11 మందితో ఒక కమిటీ ఏర్పాటు చేసి, మాదకద్రవ్యాల నియంత్రణకు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. సమావేశంలో జడ్పీ సీఈవో నాసర రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, డిటీసీ శాంత కుమారి, ఎక్సైజ్ సూపరిన్టెండెంట్ సుధీర్ కుమార్, డిఎంహెచ్వో శాంతి కళ, జిల్లా విద్యాశాఖాధికారి శామ్యూల్ పాల్, ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## అందరి సహకారంతోనే మలేరియా అంతం సాధ్యం : జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి




**నంద్యాల, ఏప్రిల్ 25, ప్రభాతవార్త ప్రతినిధి** అందరి సహకారంతోనే మలేరియా అంతం సాధ్యమవుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి ఆర్.వెంకటరమణ సూచించారు. శుక్రవారం ప్రపంచ మలేరియాదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆర్.వెంకటరమణ, జిలా మలేరియా అధికారి వి.కామేశ్వరరావుల ఆధ్వర్యంలో నంద్యాలలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచినీటిలో పెరిగే అనాఫిలస్ దోమ కాటువల్ల మలేరియా వస్తుందన్నారు. జ్వరం వచ్చిన వెంటనే రక్తపరీక్ష చేయించుకుని గుర్తించి చికిత్స తీసుకుంటే నయమవుతుందన్నారు. దోమలు కుట్టకుండ ప్రతిఒక్కరు వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇండ్లలో రాత్రిళ్ల వేపాగు పొగవేసుకోవాలన్నారు. దోమ చిన్నదే అయినా దానివల్ల వచ్చే అనర్థాలు ఎక్కువన్నారు. మలేరియా నివారణ ప్రజలందరిబాధ్యతన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుని నీరు నిల్వ లేకుండ చూడటం, ప్రతిశుక్రవారం డ్రైడేగా పాటించడం వల్ల దోమలు పెరుగకుండ ఉంటాయన్నారు. తద్వారా ఈ వ్యాధిని అరికట్టవచ్చునని సూచించారు. దోమలు అంతం- ఆరోగ్యశాఖ పంతంఅని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లాఅదనపు వైద్య, ఆరోగ్యశాఖాధికారిణి డా.శారదబాయి, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా.సుదర్శన్‌బాబు, జిల్లా ప్రోగ్రాం మానిటరింగ్ అధికారి డా.అంకిరెడ్డి, డా.కాంతారావు నాయక్, డా.భరత్‌కుమార్, డా.శ్రీజ, డెమో రవీంద్రనాయక్, సహాయ మలేరియా అధికారి కెస్.రామ్‌విజయ్‌రెడ్డి, నంద్యాల సబ్‌యూనిట్ అధికారి డి.వెంకటేశ్వరరెడ్డి, మలేరియా కార్యాలయ సిబ్బంది. పాల్గొన్నారు.

## నూనె గింజల ఉత్పత్తి గణనీయంగా పెంచండి : జాయింట్ కలెక్టర్ బి. నవ్య



**కర్నూలు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** జిల్లాలో నూనె గింజల ఉత్పత్తిని గణనీయంగా పెంచాలని నేషనల్ మిషన్ ఆఫ్ ఎడిబిల్ ఆయిల్స్ (ఆయిల్ సీడ్స్ ) కన్వర్జెన్స్ సమావేశము లో జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి. నవ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ తన చాంబర్ లో నేషనల్ మిషన్ ఆఫ్ ఎడిబుల్ ఆయిల్స్ కన్వర్జేషన్ సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ మరియు రైతుల సంక్షేమ విభాగం ద్వారా " క్రిశోన్నతి " పథకం క్రింద నేషనల్ మిషన్ ఆఫ్ ఎడిబుల్ ఆయిల్స్ ఆయిల్ సీడ్ ను కొత్తగా ఏర్పాటు చేసి , దీని ద్వారా జిల్లాలో 5 సంవత్సరాల కాలం లో నూనె గింజల ఉత్పత్తిని గణనీయంగా పెంచడానికి తీసుకోవలసిన చర్యలు , మార్గదర్శకాలను సూచిస్తున్నదని తెలిపారు. నూనె గింజల ఉత్పత్తి కొరకు 500 హెక్టార్ల భూమి ఖరీఫ్ కొరకు మరియు 500 హెక్టార్ల రబి సీజన్ లకు కేటాయించాలని కోరారు. వీలైనంతవరకు సాగులో లేని భూములను గుర్తించి ఆ భూములను సాగులోనికి తీసుకుని వచ్చి అందులో నూనె గింజల సాగు జరిపే చర్యలు తీసుకోవాలని తెలిపారు.200 మంది రైతుల భూముల ను ఒక క్లస్టర్ గా ఏర్పాటు చేసుకొని వారిని ప్రోత్సహించి వారికి ఈ నూనె గింజల సాగువలన ఎక్కువ ఆదాయం వస్తుందని తెలియజేస్తూ వారిని చైతన్యపరిచి నూనె గింజల సాగు పెంచే చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ భూముల ద్వారా ఆముదం, వేరుశనగ ,ప్రొద్దుతిరుగుడు మొదలు నూనె గింజలు పండించడానికి అవసరమైన విజ్ఞానాన్ని, శిక్షణ మరియు విత్తనాలు ఎరువులు వాటిని ఫార్మర్ ప్రొడ్యూస్ ఆర్గనైజేషన్ (ఎఫ్.పి.ఓ) ల ద్వారా ఇప్పించే చర్యలు, అవసరమైన లోన్లు బ్యాంకుల ద్వారా ఇప్పించే చర్యలు చేపట్టాలని కోరారు. రైతులకు అన్ని విషయాలలో ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. రైతులు తమ పంటలను మార్కెటింగ్ చేసుకోవడానికి కూడా అన్ని అవకాశాలు కల్పిస్తామని తెలియజేశారు. ఈ సమావేశానికి జిల్లా అగ్రికల్చర్ అధికారి లలితా వరలక్ష్మి, కోఆపరేటివ్ అధికారి రామాంజనేయులు ,లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రామచంద్ర రావు , ఉద్యాన శాఖ అధికారి రామాంజనేయులు, డిఎం సీడ్స్ ధనలక్ష్మి, ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ రత్న ప్రసాద్ , ఎస్ ఈ ఇరిగేషన్ ద్వారక నాథ్ రెడ్డి, బనవాసి కెవికె ప్రిన్సిపాల్ రాఘవేంద్ర చౌదరి, ఎఫ్ పి ఓ లు ఎమ్మిగనూరు, గోనెగండ్ల, పత్తికొండ సంబంధితులు పాల్గొన్నారు.

## వైసీపీలో విచ్చలవిడిగా నాన్ లేఔట్‌లు.

**: నాన్ లేఅవుట్లు పై మెరుపు దాడులు.**

**: అధికారులను బెదిరింపులకు పాల్పడితే క్రిమినల్ కేసులు.**

**: కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు.**

**ఆదోని ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** ఆదోని నియోజకవర్గం లో అక్రమంగా ఏర్పాటు చేసిన నాన్ లేఔట్ ల పై కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు శుక్రవారం మెరుపు దాడి చేశారు మండల పరిధిలోని నాగలాపురం బైచిగేరి మండగిరి సాదాపురం పెద్ద హరివనం గ్రామాల్లోని నాన్ లేఔట్ పై కూడా చైర్మన్ మెరుపు దాడి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో నాన్ లేఔట్ అక్రమంగా ఉమ్మడి కర్నూలు. నంద్యాల. జిల్లాల వ్యాప్తంగా 300 నాన్ లేఔట్లను గుర్తించామని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో అధికారులను బెదిరిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ లేఔట్లు చేయకుండా నాన్ లౌడ్లు ఏర్పాటు చేసి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అక్రమాలు లేవట్లను వేసి అమాయక ప్రజలను మోసం చేసే డబ్బులు దన్నుకున్నారని అన్నారు ఆదోని నియోజకవర్గం లో 27 నాన్ లేవట్లను గుర్తించామని. నాన్ లేఔట్లలో నెంబర్ రాళ్లను ధ్వంసం చేసి ఆ నాన్ లేఔట్లకు విద్యుత్ సరఫరా నిలిపివేయాలని విద్యుత్ శాఖ డి ఈ హరి ఏడీఏ పురుషోత్తములకు తెలిపారు. ఈ నాన్ లేఔట్లలో కొనుగోలు చేసిన ప్లాట్లలో ఇల్లు నిర్మించుకోవడానికి కూడా రావని అలాంటి కాలనీలకు మౌలిక సదుపాయాలు కూడా రావని అందుకే ప్లాట్లు కొనుగోలు చేసే వ్యక్తులు ఆ ఫ్లాట్లు లేవట నాన్ లేవట అని తెలుసుకొని కొనుగోలు చేయాలని అన్నారు. నాన్ లేఔట్ లో దార్లకు వారం రోజులు సమయం కేటాయిస్తున్నామని అంత లోపల కూడా తో అనుమతులు తీసుకుంటే సరి లేదంటే అక్రమ లేఔట్ లో నిర్మించిన హద్దులను మరియు నిర్మించుకున్న ఇళ్లను కూడా ధ్వంసం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ నూర్జహాన్ డి హరి ఏ డి ఏ పురుషోత్తం. పంచాయతీ కార్యదర్శులు చంద్ర. సురేష్ పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు



# ప్రభుత్వ కార్యాలయాల పెండింగ్ బకాయిలు వసూలు చేయండి..!

**– మున్సిపల్ కౌన్సిల్‌లో దయాసాగర్**
**– నిలిపివేత భవనాలకు కౌన్సిల్ తీర్మానమా..?**

**ఎమ్మిగనూరు , ఏప్రిల్ 25 ప్రభాతవార్త:**
ఎమ్మిగనూరు మున్సిపల్ కు ప్రభుత్వ కార్యాలయాలైన పోస్టు ఆఫీసు, పోలీస్ స్టేషన్, తహాశీల్దార్ కార్యాలయం నుంచి దాదాపు 80 లక్షల పన్ను బకాయిలు ఉన్నాయని వీటిని వసూలు చేయడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని టిడిపి మున్సిపల్ కౌన్సిల్ నందు ఫ్లోర్ లీడర్ దయాసాగర్ కోరారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో సాధారణ కౌన్సిల్ సమావేశం మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రఘు అధ్యక్షతన జరిగింది. ఇందులో కూడా సంస్థ నిరాకరించిన భవనాల నిర్మాణాల నిలిపివేతలను కొనసాగించడానికి అనుమతులు ఇస్తున్నట్లు కౌన్సిల్ తీర్మానంలో పెట్టడం విడ్డూరంగా ఉంది. ఈసంధర్భంగా దయాసాగర్ మాట్లాడుతూ ఎమ్మిగనూరు మునిసిపాలిటీకి ఏడాది ఆదాయం 12 కోట్లు వస్తుంది. ఈ జనరల్ నిధులను కమిషనర్ డ్రా చేసుకునే అధికారాన్ని ఆర్థిక శాఖ జీఓ ఇచ్చింది. 15 ఫైనాన్స్ నిధులు 2021 నుండి 2026 వరకు రూ. 17 కోట్లు నిధులు మంజూరు కావడం జరిగింది. ఇప్పటి వరకు కేవలం 5కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. మిగిలిన 12 కోట్లుతో పాటు స్వచ్ఛ భారత్ నిధులు ఇతర పథకాల నిధులను 1 ఏడాది లోపి బివి సహకారంతో అభివృద్ధి జరుగుతుంది. ఏప్రిల్ 16న ఎల్లెల్సీ నీరు నిలుపుదల చేశారు. పట్టణానికి తాగునీటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు చెరువులో నీటిని నిల్వ చేయడం జరిగింది. ఈ నీరు మే ఆఖరి వరకు సరిపోతుందన్నారు. ఆ తరువాత పులికనుమ ప్రాజెక్టు నుండి 0.7



టిఎంసి నీటిని మనం వాడుకోవచ్చున్నారు. ఎమ్మిగనూరు మున్సిపాలిటీ పన్నులు వసూలు చేయడంలో చాలా వెనకబడి ఉంది. రాష్ట్రంలో ఇంటి పన్నులు వసూల్లో 30వ స్థానం, నీటి పన్నులు వసూల్లో 9వ స్థానంలో ఉండటం చాలా బాధాకరం. ఇందుకు ప్రజలు కారణం కాదు, ప్రభుత్వ కార్యాలయాల పెండింగ్ బకాయిలు వసూలు చేయకపోవడమే అన్నారు. పోస్టాఫీసు రూ.30 లక్షలు, ఎంపిడిఓ కార్యాలయం రూ.9లక్షలు, పోలీస్ స్టేషన్ రూ.28 లక్షలు, తహాశీల్దార్ కార్యాలయం నుంచి కూడ పెండింగ్ బకాయిలు వసూలు చేయడం లేదు. ఇప్పటికైనా మునిసిపల్ అధికారులు ప్రభుత్వ కార్యాలయాల పెండింగ్ బకాయిలు వసూళ్లు చేసి మునిసిపాలిటీని గేడ్–1గా ఉంచాలని కోరుతున్నాను. ఈకార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ గంగి రెడ్డి, డిఈ, ఏఈ, శానిటరీ ఇన్స్పెక్టర్, ఆర్‌ఓలతో పాటు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

**– నిలిపివేత భవనాలకు కౌన్సిల్ తీర్మానమా..?**
శుక్రవారం నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో ఆమోదం కోసం వివిధ అంశాలను తెలపడం జరిగింది. అయితే ఇందులో 28వ అంశంలో ఉప్పర వీధికి చెందిన ఉప్పర ఉరవకొండ రఘువీర ఎమ్మిగనూరు, కూడా అధికారులకు సర్వే నెంబర్ 489, వార్డు నెంబర్ –1 మిలటరీ కాలనీ సమీపంలో నిర్మించే భవనానికి కోర్డులో ఉన్నందున అనుమతి మంజూరు నిలిపివేయడం జరిగింది. ప్రభుత్వ ఉత్తర్వులు జివోఎంఎస్ నెంబర్ ను పొందుపరచి భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేయు అధికారం ఎమ్మిగనూరు మునిసిపల్ కమిషనర్‌కు ఉందని తెలపడం జరిగింది. పురపాలక సంఘం పెట్టిన షరతులను తోలగించి భవన నిర్మాణ అనుమతి మంజూరు చేయాలని కౌన్సిల్ లో ఆమోదానికి ఉంచడం చూస్తే చాలా హాస్యస్పదంగా ఉంది. ఇప్పటి వరకు ఏలాంటి అనుమతులు లేకుండా ప్రధాన రహదాలో బహుళ ఆంతస్తుల నిర్మాణాలు చేపడుతున్నా ఇప్పటి వరకు అధికారులు చర్యలు తీసుకొకపోవడం..నేడు కౌన్సిల్ లో భవన నిర్మాణ అనుమతి మంజూరు కోసం ఆమోదం పెట్టడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసిం ది. ఈ భవన నిర్మాణం స్థలంపై గత కొన్ని నెలల నుంచి కోర్డులో బాధితుడు న్యాయం కోసం పోరాటం చేస్తున్నాడు. న్యాయ స్థానం కూడా బాధితుడికి స్థలం బాధితుడిదేనని కోర్డు ఆదేశాలు జారీ చేయడమే కాకుండా దీంతో కూడా అధికారులకు, మునిసిపల్ అధికారులకు స్థలంలో ఏలాంటి కట్టడాలు కట్టరాదని, అనుమతులు మంజూరు చేయకూడదని కోర్డు ఆదేశాలు పంపడం జరిగింది. బహుళ ఆంతస్తు భవనం నిర్మాణం పై కోర్డులో ఉండగా కౌన్సిల్‌లో భవన నిర్మాణానికి అనుమతి మంజూరు కోసం ఆమోద ఆంశం చూస్తే చాలా సిగ్గు చేటుగా ఉందని బాధితుడు ఆరోపించాడు.

## డాక్టోరల్ థీసిస్ కాన్ఫరెన్స్‌కు బండారి ధనుంజయ ఎంపిక

**దేవనకొండ, ఏప్రిల్25, ప్రభాతవార్త;**



మండలంలోని పొట్లపాడు గ్రామానికి చెందిన బండారి ధనుంజయ కడప జిల్లాలోని యోగివేమన యూనివర్సిటీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ విభాగంలో ప్రొఫెసర్ శ్రీనివాసులు బైనేని వద్ద భారతదేశంలోని గ్రామాల్లో ఉపాధి పెరుగుదల అనే అంశంపై పీహెచ్‌డీ రిసెర్స్ చేస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లోని ఇక్ఫాయ్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ సోషల్ సైన్సెస్ మరియు ముంబై ఇందిరాగాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెవలప్‌మెంట్ రీసెర్చ్ ఆధ్వర్యంలో మే 22, 23వ తేదీల్లో 17వ డాక్టోరల్ థీసిస్ కాన్ఫరెన్స జరగనున్నదని, ఈ సమావేశానికి దేశ విదేశాలు, రిజర్వ్ బ్యాంకు, అలాగే ప్రపంచ బ్యాంకు వంటి సంస్థల నుంచి ఎకనామిస్టులు, ప్రొఫెసర్లు, నిపుణులు పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ండారి ధనుంజయ అయిన తాను ఏపీ రాష్ట్రంలో రెవెన్యూ ఆదాయం, వ్యయం, మూలధన ఆదాయం, వ్యయం వాటి లోటు సమస్యలపై ఆర్థిక క్రమశిక్షణ ఎలా అనే అంశంపై ప్రసంగిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి పొట్లపాడు వాసి అయిన బండారి ధనుంజయ ఎంపిక కావడం పట్ల డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్స్, గ్రామస్తులు, స్నేహితులు హర్ష వ్యక్తం చేశారు.

## ఉత్తమ అధికారిగా అవార్డు స్వీకరణ

**చాగలమర్రి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త**
చాగలమర్రి మండల పరిషత్ కార్యాలయ పరిపాలనాధికారి, ఇంచార్జి ఎంపిడి ఓ రాజేంద్రప్రసాద్ ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా రాజేంద్రప్రసాద్ జిల్లా జాయింటుకలెక్టరు విష్ణుచరణ్, డిపిఓ జమీవుల్లా, డిప్యూటీ సిఇఓ సుబ్బారెడ్డిల చేతులమీదుగా అవార్డు, ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది సహకారంతోనే తనకు ఈ అవార్డు దక్కిందని రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్న ఎంపిడి ఓను పలువురు అభినందించారు.

## హోరాహోరీగా రాష్ట్ర స్థాయి బండలాగుడు పోటీలు

**చాగలమర్రి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త**
మండలంలోని ముత్యాలపాడు గ్రామంలో పరిశుద్ధ జన్మోత్సవ ఆలయ రెండవ పునఃప్రతిష్ఠ సందర్భంగా రాష్ట్రసాయి న్యూ కేటగిరి వృభరాజముల బండలాగుడు పోటీలు ఏర్పాటుచేశారు. ఈ పోటీలను మాజీ సింగిల్‌విండో అధ్యక్షులు ఇండ్లలక్ష్మిరెడ్డి, ప్రొస్టేట్ చైర్మన్ రెవరెండ్ సంజీవరాజులు శుక్రవారం ప్రారంభించారు. ఈ పోటీల్లో వివిధ ప్రాంతాలకు చెందిన 11జతల వృషభరాజములు పాల్గొన్నాయి. ఈ పోటీలో విజేతలకు మొదటి బహుమతి రూ.50వేలు, రెండ బహుమతి రూ.40వేలు, మూడవ బహుమతి రూ. 30వేలు, నాలుగవ బహుమతి రూ. 20వేలు, ఐదవ బహుమతి రూ. 10వేలు, ఆరవ బహుమతి రూ. 5వేలు, ఏడవ బహుమతి రూ.4వేలు, ఎనిమిదవ బహుమతి రూ.3వేలు అందజేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, డెయిరీ చైర్మన్ ఇండ్లరమణారెడ్డి, శేషురమేష్, సాయి, రెహమాన్, సుబ్బరాయుడు, పాఠశాల ప్రదానోపాధ్యాయులు సుజీవ్, రామిశెట్టి, శ్రీనివాసులు, తబ్బిబ్బుబాబు, సంఘపెద్దలు పాల్గొన్నారు.

## గుండ్లకొండ వద్ద స్లూయిస్ ఏర్పాటు చేసి సాగునీరు అందించాలి

**– ఏపీ రైతుసంఘం దేవనకొండ మండల కార్యదర్శి కోటకొండ సి.సూరి డిమాండ్**

**దేవనకొండ, ఏప్రిల్25, ప్రభాతవార్త;**



గుండ్లకొండ వద్ద స్లూయిస్ కాలువను ఏర్పాటు చేసి కోటకొండ వరకు పొలాలకు సాగునీరు అందించాలని ఏపీ రైతుసంఘం దేవనకొండ మండల కార్యదర్శి కోటకొండ సి.సూరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం రైతులతో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకుల నిర్లక్ష్యం వల్ల ఈ ప్రాంతానికి నిత్యం అన్యాయం జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశరు. ఈ ప్రాంతానికి సాగునీరు అందించాలని ఏపీ రైతుసంఘం ఆధ్వర్యంలో పాదయాత్ర, తహసీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేసినా ఫలితం లేకుండా పోయిందన్నారు. హంద్రీనీవాకు గుండ్లకొండ వద్ద స్లూయిజ్ ఏర్పాటు చేసి కోటకొండ వరకు పొలాలకు సాగునీరు అందించాలన్నారు. అలాగే బానుకుంట చెరువు, గుడిమిరాళ్ల, నిమ్మలబండ, తుమ్మల చెరువు, బంటుపల్లి, అనుకుంట చెరువు, చెల్లెల చెలిమల, బండపల్లి చెరువు తదితర చెరువలను హంద్రీనీవా ద్వారా నీటితో నింపాలన్నారు. రైతులకు సాగునీరు అందించాలన్ననరు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణ, కౌలుట్ల, రామాంజనేయులు, ప్రభాకర్, అనిల్‌కుమార్, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శాంతినికేతన్ పాఠశాలలో పదోవతరగతి విద్యార్థిని 569మార్కులు విజయం

**ఆత్మకూరు,ఏఫ్రిల్25,ప్రభాతవార్త:** పదోవ తరగతి ఫలితాలలో పట్టణంలోని శాంతి నికేతన్ పాఠశాలలో షేక్.అయిషా అంజుమ్ అనే విద్యార్థిని 569మార్కులు సాధించడంపై పాఠశాల ప్రిన్సిపల్ క్రీస్తూ దాసు, యాజమాన్యం హర్శం వ్యక్తం చేశారు. ముందుగా విద్యార్థిని అయిషా అంజుమ్‌కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకునే విదంగా తల్లిదండ్రుల ఆశయాలను నేరవేర్చాలని కొనియడారు. 2024 – 25 విద్యా సంవత్సరానికి పదోవతరగతిలో అత్యదిక మార్కులు సాధించిన మొదటి విద్యార్థిని అని కొనియడారు. వీరితో పాటు 500లకు పైగా 6మంది విద్యార్థులు మార్కులు సాధించడం హర్శించదగ విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్‌మాస్టర్ కర్నాకర్, ఉపాధ్యాయులు మురళి, బాలమ్మ, చైతన్య, మేరి, ఆఖిల, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైని కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**తుగ్గలి,ఏప్రిల్ 25,ప్రభాతవార్త:** తుగ్గలి మండలం జొన్నగిరి ఎస్సైగా మల్లికార్జున ఇటీవలే పదవి భాధ్యతలు చేపట్టారు. శుక్రవారం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ బొందిమడుగుల టి.ఎం.రమేష్‌మాదిగ ఎస్సైని మర్యాద పూర్వకంగా కలిసి శాలువ కప్పి పూలమాలలు వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జొన్నగిరి ఎమ్మార్పీఎస్ నాయకులు సుంకప్ప, ఆంజనేయులు, నాగరాజు, మురళీ, రంగస్వామి, రమేష్, జిన్నా రాముడు, రాజు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మస్టర్‌లలో తప్పులు దొర్లకుండా చూసుకోవాలి

**కొత్తపల్లె, ఏప్రిల్ 25,ప్రభాతవార్త:** ఉపాధి హామి పథకం పనుల వద్ద కూలీలకు వేసే అన్‌లైన్ మ్యాన్‌వల్ మస్టర్‌లు వేయడంలో మేటీలు తప్పులు దొర్లకుండా చూసుకోవాలని ఏపీఓ విమలమ్మ సూచించారు. శుక్రవారం మండలంలో జి వీరాపురం గ్రామ సమీపంలో ఉపాధి కూలీల మస్టర్లను తనిఖీచేశారు.వారు మాట్లాడుతూ పనికివచ్చిన వారికి మాత్రమే మస్టర్‌వేయాలని సూచించారు. పనికివారి పేర్లపై మస్టర్‌లు వేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. టెక్నికల్ అసిస్టెంట్‌లు కూడ వారికి కేటాయించిన గ్రామాలకు వెళ్లి ఎప్పటికప్పుడు పనులు పరిశీలించి తప్పులకు చోటు ఇవ్వకుండా చూసుకోవాలన్నారు. ఆమె వెంట టెక్నికల్ అసిస్టెంట్ మజార్ ఉన్నారు.

## ఉగ్రవాదుల దాడి అమానుషం

**తుగ్గలి,ఏప్రిల్ 25,ప్రభాతవార్త:** జమ్ము కాశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడి అమానుషమని టిడిపి పార్టీ మండల అధ్యక్షుడు తిరుపాల్‌నాయుడు, ఉపాధ్యాక్షుడు వెంకట్రాము దుచౌదరి అన్నారు. విలేకర్లతో మాట్లాడుతు ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తు, ఉగ్రవాదుల చేతిలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళీలు అర్పించి, వారి కుటుంబాలకు ప్రగాడసానుబూతిని తెలిపారు. పర్యాటకులపై అతి కిరాతంగా హాతమార్చడం ఇది మానవత్వానికే మాయనిమచ్చని,తగిన మూల్యం చెల్లించక తప్పదని కేంద్రం కఠినమై నిర్ణయాలు తీసుకోవాలని తెలిపారు. .

## ఉత్తమ ఉద్యోగిగా సూపరిడెంట్ సయ్యద్ ఉమ్మర్

**: ఎంపిడిఓ కార్యాలయంలో సిబ్బంది ఆధ్వర్యంలో ఘన సన్మానం**



**ఆత్మకూరు,ఏప్రిల్25,ప్రభాతవార్త:** ప్రతి ఉద్యోగి ప్రభుత్వ శాఖలో విధి నిర్వహాణలో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కారం కోసం పనిచేసే ఉద్యోగులకు ఉన్నతాధికారుల చేతుల మీదుగా ప్రతిభ ఆవార్డులు ఉత్తమ ప్రశంస పత్రాలు అందుకోవడం మంచి శుభపరిణామని చెప్పవచ్చు. జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా ఆత్మకూరు మండల పరిషత్ కార్యాలయంలో సూపరిడెంట్‌గా విధులు నిర్వహిస్తున్న సయ్యద్ ఉమ్మర్‌కు ఉత్తమ ఉద్యోగిగా నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ పురష్కరం, ప్రశంస పత్రం అందుకోవడం జరిగిందని అన్నారు. శు క్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ సుబ్రమణ్యం, ఇంచార్జీ ఈఓఆర్‌డి బాలు నాయక్, సిబ్బంది కళ్యాణ్, చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగులకు పూలమాల దుశ్శాలవతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్బంగా అధికారులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రజా సమస్యల కోసం కార్యాలయం చుట్టు సిబ్బందికి అన్ని విదాలుగా సహాయ సహకరాలు అందిస్తూ విధి నిర్వహణలో ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు, పెన్షన్లు, వివిద రకాల రుణాలు, అధికారులు సూచించిన ఆదేశాలతో విధి నిర్వహాన అందిస్తూ గ్రామాల అభివృద్ధికి సహాకారం అందిస్తూ తోటి సిబ్బందితో కలసి మెలసి ఉంటూ ముందుకు వెళ్తున్న నేపధ్యంలో పంచాయతీ రాజ్‌శాఖ దినోత్సవం సందర్బంగా ఉత్తమ ఉద్యోగిగా ఆవార్డు, ప్రశంస పత్రాలు రావడంపై హర్శించదగ విషయమని కొనియడారు. గ్రామీణ ప్రాంతాలలో పంచాయతీ కార్యదర్శుల విది నిర్వహాణ ఎంతో కీలకంగా ఉంటుందని గుర్తు చేశారు. కురుకుంద గ్రామపంచాయతీ కార్యదర్శి జగజీవన్‌రావుకు ఉత్తమ ఆవార్డు, ప్రశంస పత్రం అందడంపై ఉత్తమ ఉద్యోగిగా జిల్లా ఉన్నతాధికారుల చేతుల మీదుగా అందించడంపై తోటి ఉద్యోగులకు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రాజు, పెరుమల రాజశేఖర్, ఎంసిఓ మండల కోఆర్డినేటర్ బందెల నాగన్న, నాగలక్ష్మి, చాణిక్య, ప్రహ్లద, నాగార్జున, లింగస్వామి, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకంలో పండ్లతోటల సాగును రైతులు సద్వినియోగం చేసుకోండి

**ఆత్మకూరు,ఏఫ్రిల్25,ప్రభాతవార్త:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు జాబ్‌కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి పండ్ల తోటల సాగును ప్లాంటేషన్‌లను సద్వినియోగం చేసుకునే విదంగా రైతులు ముందుకు రావాలని ఆత్మకూరు ఎంపిడిఓ సుబ్రమణ్యం, హార్టికల్చర్ అధికారిణి చందన, ఐటిడిఏ ఎన్‌ఆర్‌ఈజిఎస్ ఏపిఓ మనోహార్, నాగార్జున, ప్లాంటేషన్ సూపర్‌వైజర్ రవిలు అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయంలో టెక్నికల్ అసిస్టెంట్, పీల్డ్ అసిస్టెంట్, హార్టికల్చర్‌లకు అవగాహన కార్యక్రమాని నిర్వహించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో రైతులకు సాగు చేసుకునేందుకు పండ్లతోటలకు అన్ని విదాలుగా సహాయ సహకరాలు అందిస్తామన్నారు. ముఖ్యంగా రైతులకు కావాల్సిన పండ్ల తోటలను సాగు చేసుకునే మామిడి, నిమ్మ, సీతాఫలం, దానిమ్మ, సపోట, నేరేడు, అంజిరా, రేగు, ఒక ఎకరా నుంచి ఐదు ఎకరాల వరకు సాగు చేసుకునేందుకు అందిస్తామని వివరించారు. బంతిపూల తోటలు సాగు చేసుకునేందుకు మల్లె, గులాబి, పూల తోటలతో పాటు మునగ, 0.25సెంట్లు ఎకరా వరకు ఇవ్వడం జరుగుతుందని వివరించారు. పండ్లతోటల పెంపకం గురించి రైతులకు అవగాహన కల్పించి గ్రామాలలో సాగు చేసుకునే రైతన్నలకు ప్రతి ఒక్కరికి బాధ్యతగా హార్టికల్చర్, ఎన్‌ఆర్‌ఈజిఎస్, వ్యవసాయశాఖ సిబ్బంది ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎపిఓ వరదరాజులు, మనోజ్‌కుమార్, మహిళలు, టెక్నికల్ అసిస్టెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ గ్రామపంచాయితీగా వెలుగోడు మేజర్ గ్రామ పంచాయితీ

**–ఘనంగా పంచాయితీరాజ్ దినోత స్వవ వేడుకలు**



**వెలుగోడు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** ఉత్తమ గ్రామపంచాయితీగా వెలుగోడు మేజర్ గ్రామ పంచాయితీ ఎన్నిక కావడానికి సర్పంచ్‌గా తనకు సహకరించిన ఎంపీడిఓ, ఈఓఆర్డీ, గ్రామపంచాయితీ కార్యదర్శి, కార్మికులు, సిబ్బంది వల్లనే సాధ్యపడిందని సర్పంచ్ వెల్పుల జయపాల్ అన్నారు. జాతీయ పంచాయితీరాజ్ దినోత్సవం సందర్బంగా శుక్రవారం వెలుగోడు పట్టణం గ్రామపంచాయితీ కార్యాలయంలో జాతిపిత మహాత్మగాంధీ చి త్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికైన పది ఉత్తమ గ్రామ పంచాయితీల్లో మన గ్రామ పంచాయితీ ఉండడం మనపట్టణ ప్రజలకు గర్వకారణం అన్నారు. రాష్ట్రస్థాయిలో మంగళగిరిలో గురువారం జరిగిన పంచాయితీరాజ్ వెడుకలకు సర్పంచ్‌గా తనకు, గ్రామ కార్యదర్శిగా సుంకన్నలకు ఆహ్వానం అందింద న్నారు. అందులో భాగంగానే మంగళగిరిలో జరిగిన పంచాయితీరాజ్ వేడుకల్లో తాము ఉత్తమ గ్రామ పంచాయితీ అవార్డును అందుకోవడం జరిగిందన్నారు. అనంతరం ఇఓఆర్డీ మురారీ పంచాయితీ రాజ్ దినోత స్వవ ప్రాముఖ్యతను వివరిస్తు ఎక్కడ లేనివిధంగా మన పంచాయితీరాజ్ వ్యవస్థ ఉండడం గర్వకారణం అన్నారు. పంచాయితీరాజ్ దినోత స్వవం సందర్బంగా పంచాయితీ కార్మికులను ఘనంగా సన్మానించారు. గ్రామ పంచాయితీ సిబ్బంది, గ్రామపంచాయితీ కార్మికులు పాల్గొన్నారు.

## దళితులపై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**వెల్దుర్తి,ఏప్రిల్25,ప్రభాతవార్త :**
దళితులపై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ వెల్దుర్తి మండల కార్యదర్శి గురిగింజ నాగరాజు డిమాండ్ చేశారు.ఈ సందర్బంగా శుక్రవారం ఆయన డప్పుకళాకారుల సంఘం,చర్మకారుల సంఘం మండల నాయకులు మధు,సుంకన్నలతో కలిసి పాత్రికేయులతో మాట్లాడారు.మండలంలోని రత్నాపల్లి గ్రామంలో ఉపాధి పని కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న అగ్రవర్ణాలను ప్రశ్నించినందుకు దళితులపై అగ్రవర్ణా ల వారు దాడి చేయడం దుర్మార్గమన్నారు.ఇటీవల దళితులపై రాష్ట్రంలోని పలుచోట్ల దాడులు ఎక్కువయ్యాయన్నారు.ఈ దాడికి పాల్పడిన వారిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కింద కేసులు నమోదు చేయాలన్నారు.అదేవిధంగా ఈనెల26న కర్నూలు కలెక్టర కార్యాలయంలో భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక ్టర్.బి.ఆర్. అంబేద్కర్ నాటకాలు నిర్వహిస్తున్నామనిఈ కార్యక్రమానికి వెల్దుర్తి మండల ప్రజలు ఎక్కువ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస,డప్పుకళాకారుల సంఘం,చర్మకారుల సంఘం మండల నాయకులు మధు,సుంకన్న,బాలు, రమేష్, రామాంజ నేయులు,శేషు,శ్రీకాంత్, బన్నీ,సూరి, యల్లరాజు,సిద్దు,మనోహార్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

**ఆస్పరి,ఏప్రిల్ 25,ప్రభాతవార్త:** వచ్చే నెల 15 నుండి 18 వరకు తిరుపతిలో జరిగే అఖిల భారత యువజన సమాఖ్య 17వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షులు శ్రీరాములు, జిల్లా ఉపాధ్యాక్షులు రమేష్ పిలుపు నిచ్చారు. శుక్రవారం స్తానిక కార్యాలయంలో మహాసభల పోష్టర్లను విడుదల చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు దక్షిణ భారతదేశంలో చచారిత్రక ఆధ్యత్మిక లౌకిక కేంద్రంగా ప్రపంచ ప్రసిద్ది చెందిన తిరుపతిలో జరిగే మహాసభలు జరగనున్నాయి. ఈ మహాసభలకు దేశ వ్యాప్తంగా 29 రాష్ట్రాల నుండి 1000 మందికి పైగ యువజన ప్రతినిధులు హాజరవుతున్నారని, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న యువజన వ్యతిరేక విధానలు,రాజకీయలు, కార్పోరేట్ విధనాలు, విద్య వైద్య ఉపాధి హక్కుల కోసం సమాజిక ఆర్థిక ,సాంఘిక, సంస్కృతిక విలువలు తదితర అంశాలపై మహాసభలలో చర్చించడం జరుగుతుందని కావున భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు హానుమంతు, లక్ష్మన్న, శేఖర్,రామాంజనేయులు, రెహామాన్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటి ఎంపిడివోను సన్మాంచిన వార్డు మెంబర్లు

**పత్తికొండ,ఏప్రిల్ 25,ప్రభాతవార్త:** డిప్యూటి ఎంపిడివో నరసింహ్ములుకు వార్డు రావడం జిల్లా ఉన్నతాధికారుల చేతుల మీదుగా అవార్డు అందుకున్న ఆయనను పంచాయితీ కార్యదర్శిలు, వార్డు మెంబర్లు శుక్రవారం ఆయనను ఘనంగా సన్మానించారు. మండలంలో ఆయన చేస్తున్న సేవలకు అవార్డు రావడంపై పలువురు హార్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాలబాష, లింగన్న, బండి మస్తాన్, నెట్టేకల్ రామాంజనేయులు, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ చౌడేశ్వరిదేవికి వైభవంగా పల్లకి మహోత్సవం

**బనగానపల్లె, ఏప్రిల్25, ప్రభాతవార్త:** మండల పరిధిలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయం నందు శుక్రవారం సందర్బంగా అమ్మవారికి విశేష పూజలు నిర్వహించడం జరిగిందని ఆలయ కార్యనిర్వహణాధికారిణి జి.కామేశ్వరమ్మ తెలిపారు. ఇందులో భాగంగా ఉదయం నుంచే అమ్మవారికి కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆమె తెలిపారు. అలాగే అమ్మవారి ఉత్సమూర్తిని ప్రత్యేకంగా అలంకరించి వైభవంగా పల్లకి మహోత్సవం నిర్వహించడం జరిగిందని ఈవో తెలియజేశారు. ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాద దాడి మృతులకు బనగానపల్లె న్యాయవాదుల నివాళి



**బనగానపల్లె, ఏప్రిల్25, ప్రభాతవార్త:**
ఉగ్రవాదుల దాడిలో మరణించిన మృతులకు బనగానపల్లె న్యాయవాదులు శుక్రవారం నివాళులర్పించారు. న్యాయవాదుల సంఘం అధ్యక్షులు కె.ఖాజా హుస్సేన్ సాహెబ్ మాట్లాడుతూ అమాయక పౌరులను పొట్టన పెట్టుకోవడం హేయమైన చర్య అని ఇది క్షమించరని నేరమని దీనికి తగిన మూల్యం చెల్లించక తప్పదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సి.శ్రీనివాసమూర్తి, ఉపాధ్యక్షులు ఎస్.జాకీర్ హుస్సేన్, జాయింట్ సెక్రటరీ ఎస్.ఎం.డి.అల్లావుద్దీన్, ట్రెజరర్ వై.విజయ్ భాస్కర్, లైబ్రేరి సెక్రటరీ జి.ముజఫర్ హుస్సేన్‌లు, సీనియర్ న్యాయవాదులు ఎం.పరుశురామిరెడ్డి, కె.యూసుబ్ హుస్సేన్, బి.అబ్దుల్ ఖైర్, ఆజామ్ హుస్సేన్, ప్రసాద్, జేమ్స్, ఎం.బాబావలి, ప్రకాష్‌రెడ్డి, నరసింహారెడ్డి, బి.అఖిల్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మేకల దొంగతనం కేసులో నిందితుల అరెస్ట్

**బనగానపల్లె, ఏప్రిల్25, ప్రభాతవార్త:** మండలంలోని నందివర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో గల కైప గ్రామంలో మేకల దొంగతనం కేసులో దొంగలను అరెస్ట్ చేసినట్లు నందివర్గం ఎస్ఐ బి.టి.వెంకటసుబ్బయ్య శుక్రవారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు కైప గ్రామంలో జరిగిన మేకల దొంగతనం కేసులో పాణ్యం గ్రామానికి చెందిన దేవరకొండ సురేష్, కోనేటి సాయి, వెంకట్, అచ్చుకట్ల అక్బర్‌వలి మరియు బీరేలి నాగరాజులు నందవరం గ్రామం ఊరు బయట గల సదానంద ఆశ్రమం వద్ద అరెస్ట్‌చేసి వారి నుండి మేకలను మరియు ఆటోను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ బి.టి.వెంకటసుబ్బయ్య తెలిపారు.

## మేడేను ఘనంగా నిర్వహించుకోవాలి

**నందికొట్కూరు,ఏప్రిల్ 25,ప్రభాతవార్త:** మేడేను కార్మికులు ఘనంగ నిర్వహించుకోవాలని ఏఐటియూసీ జిల్లా అధ్యక్షులు వి.రఘురాంమూర్తి పిలుపు నిచ్చారు. శుక్రవారం స్తానిక జైకిసాన్ పార్కులో నియోజకవర్గం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పిడికిలి బిగించి కార్మిక హాక్కుల రక్షణ కోసం మేడే ప్రతినబూనుతుందని తెలిపారు. మే 20వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఉద్యోగులు, కార్మికులు,ప్రజలు పాల్గొనాలని ఆయన కోరారు. పోరాడి సాధించుకున్న హాక్కులు సంక్షేమ పథకాలు ఒక్కొక్కటిగా కనుమరుగు అవుతున్నాయని, రక్తం చింధించి సాధించిన కార్మిక చట్టాలు కళ్ళెదుటే ఆవిరవుతున్నాయని వాటిని కాపాడుకోవాల్సిన అవశ్యకత ఉన్నదన్నారు. ఈ సమావేశంలో నాయకులు నాగేంద్ర, నాగేశ్వరరావు, శివశంకర్‌నాయుడు,ప్రతాప్, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్న ముస్లిం సోదరులు



**వెల్దుర్తి,ఏప్రిల్25,ప్రభాతవార్త :** కశ్మీర్‌కు సమీపంలోని పహల్గాంలో ఈనెల22న టూరిస్ట్‌లపై ఉగ్రవాదుల దాడి చేసి కాల్పులు జరపడాన్ని ముస్లిం సోదరులు తీవ్రంగా ఖండించారు.స్థానిక జామీయా మస్జిద్‌లో శుక్రవారం ప్రార్థనల అనంతరం హాఫీజ్‌సాబ్ తాజుద్దీన్‌ఖాద్రి,ముస్లిం పెద్దలు ముస్లిం సోదరులతో కలిసి పాత్రికేయులతో మాట్లాడారు. భారత దేశంలో అందరు కులమతాలకు అతీతంగా సోదరభావంతో కలిసిమెలిసి జీవనం సాగిస్తున్నామన్నారు.అయితే పహల్గాంలో జరిగిన ఉ గ్రవాద చర్యలతో దాదాపు 26 మంది భారతీయులు చనిపోయిన సంఘటన బాధకరమన్నారు.ఇం కా మరికొంతమంది గాయపడి వైద్యశాలలో చికిత్స పొందుతున్నారన్నారు.వీరు త్వరగా కోలుకోవాలని,మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నామన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వపెద్దలు ఉగ్రవాదులపై కఠినచర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు సలాంమియ్య, హాసన్,ఇదురుబాష, మహాబూబ్‌బాష, మహాబూబ్‌హుసేన్,ఇబ్రహీం,ఖాజాబేగ్,మున్వర్‌బాష,ముల్లబషీర్,తాజ్‌బాబా,రోఫ్,జాకీర్,గని,షేక్షా,నబిరసూల్,హనీఫ్,షేక్.వలి,ఇల్లు,సద్దాం,మౌలా తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఫీల్డ్ అసిస్టెంట్ మృతి

**– మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ**



**బేతంచెర్ల, ఏప్రిల్25, ప్రభాతవార్త:** మండల పరిధిలోని వెంకటగిరికి చెందిన యల్లస్వామి(43) అనే ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ అనారోగ్యంతో మృతి చెందడంతో శుక్రవారం డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ భౌతికకాయానికి నివాళులర్పించి కుటుంబాన్ని పరామర్శించారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న యల్లస్వామి కర్నూలు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందాడు. మృతుడికి భార్య మహేశ్వరి, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కోట్ల సుజాతమ్మ మాట్లాడుతూ యల్లస్వామి టీడీపీ నాయకుడిగా సేవలు అందించడం జరిగిందన్నారు. అతని కుటుంబానికి అన్ని రకాలుగా అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఆమెతోపాటు టీడీపీ నాయకులు వర్ధన్‌రెడ్డి, భీమేశ్వరరెడ్డి, రాధాకృష్ణ తదితరులు ఉన్నారు.

## పత్రికా విలేఖరి ఇంట్లో చోరీ..

**– నాలుగు గ్రాముల బంగారు ఉంగరం, వెండి ఉంగరం, రూ.11,500 నగదు చోరీ**
**– టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు**



**ఆదోనిలీగల్, ఏప్రిల్25, ప్రభాతవార్త;** పట్టణశివారులోని మహాత్మాగాంధీనగర్ కాలనీలోని ప్రభుత్వ పాఠశాల సమీపంలో నివాసముంటున్న ప్రముఖ దినపత్రిక విలేకరి (వార్త) రఘు ఇంట్లో చోరీ జరిగింది. వివాహ శుభకార్యాం నిమిత్తం కర్నూలుకు కుటుంబ సభ్యులతో ఇంటికి తాళాలు వేసి వెళ్లారు. ఉదయం తాళాలు పగలగొట్టి ఉన్నాయని స్థానికులు రఘుకు ఫోన్ చేసి తెలిపారు. వెంటనే శుక్రవారం ఉదయం కర్నూలు నుంచి ఆదోనిలోని ఇంటికి చేరుకున్నారు. దుండగులు ఇల్లు, బీవారు తాళాలను పగలగొట్టి బీరువాలోని నాలుగు గ్రాముల బంగారు ఉంగరం (రూ.40 వేలు విలువ చేసే), రెండు వెండి ఉంగరాలు (రూ.2 వేలు విలువ చేసే), నగదు రూ.11,500 నగదు దొంగలించారని రఘు తెలిపారు. వెంటనే టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపాడు.

## ఉగ్రవాదాన్ని ప్రొత్సహిస్తున్న పాకిస్తాన్‌కు బుద్ధిచెప్పాలి

**నందవరం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** జమ్ముకాశ్మీర్‌లో నిత్యం ఉగ్రవాదులతో దాడులు చేయిస్తు అమాయక భారత్ ప్రజల ప్రాణాలను బలిగొంటున్న పాకిస్తాన్‌కు బుద్ధిచెప్పాలని విశ్వహిందూ పరిషత్ నందవరం ఖండ హిందూ పరిరక్షణ కమిటీ డిమాండ్ చేశారు. శుక్రవారం నందవరం గ్రామంలో స్వచ్చందంగా అన్ని వ్యాపార దుకాణాలు బంద్. సాయంత్రం 6 గంటలకు స్థానిక బీసీ కాలనీ నుండి బస్టాండ్ వరకు నిరసన ర్యాలీ అనంతరం ఉగ్రవాదుల దాడిలో మరణించిన 28 మందికి వారి ఆత్మశాంతించాలని రెండు నిమిషాలు మౌనం పాటిస్తు కొవ్వొత్తులు వెలిగించి నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈదాడికి పాల్పడిన ముష్కరులను ఉరితీయాలి, ఉగ్రవాదం నశించాలి. హిందుస్థాన్ జిందాబాద్ పాకిస్తాన్ ముర్దాబాద్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. మతోన్మాద ఉగ్రవాదులు పహల్గాం హిందువుల అధార్‌కార్డులు వెతికి కల్మచదవమని డిమాండ్ చేసి, సున్తి చేశారా లేదా? హిందువులను మాత్రమే తుపాకులతో దారుణంగా కాల్చిచంపడం దారుణమన్నారు. మగవారిని కాల్చిచంపి అడవారిని మోడీకి వెళ్లి చెప్పుకోమనడం వారి తమ ఛాందసానికి నిదర్శనం అన్నారు. ఈదాడి జరగడానికి మూడు రోజుల ముందు పాక్ సైనిక అధ్యక్షుడు రెచ్చగొట్టెవిధంగామాట్లాడడం, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి కాశ్మీర్ విషయంలో అభిప్రాయ సేకరణ కొరకు ప్రిమాట్యూర్ ఎన్నికలు నిర్వహించాలని చెప్పడం అగ్నికి అజ్యంపోసిన ట్లుయిందనా న్నరు. కుట్ర వెనుక అనేక కోణాలు ఉన్నాయని దీనికి పాకిస్తాన్ ప్రభుత్వమే ఉగ్రవాదులను వెనక ఉండి నడిపించిందన్నారు. ఉగ్రవాదులు కాశ్మీర్ ఇస్లాం భూమి అని ఇక్కడ మందిరాలు, టూరిస్టులు ఉండడానికి వీలులేదని, గుడులు కడితే కూల్చివేస్తామని టూరిస్టులు వస్తే చంపేస్తామని ఓ విడియో విడుదల చేయడంతో ఈఉదంతం వెనుక పాకిస్తాన్ ప్రమేయం ఉందన్నట్లు స్పష్టం అవుతుందన్నారు. ఈకార్యక్రమలో విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు, వివిధ కుల సంఘాల నాయ కులు, మహిళలు, ధార్మిక సంస్థలు హిందూ ఉపాధ్యాయ సమితి కార్యకర్తలు, పాల్గొన్నారు.

# భీమవరం ముస్లిం స్మశానవాటిక అభివృద్ధి,ప్రహరీ గోడకు రూ.66లక్షలు మంజూరు

## -నంద్యాల జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి.ఫిరోజ్



**నంద్యాల ఏప్రిల్ 25, ప్రభాతవార్త ప్రతినిధి** నంద్యాల నియోజవర్గంలోని భీమవరం గ్రామంలో ముస్లింల స్మశానవాటిక అభివృద్ధి ప్రహారీగోడ నిర్మాణానికి రాష్ట్ర మైనార్టీ సంక్షేమశాఖ నిధి నుంచి రూ.66లక్షల నిధులు మంజూరైనాయి. ఈ నిధుల మంజూరులో కీలకపాత్ర పోషించిన తెలుగుదేశం పార్టీ నంద్యాలజిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి.ఫిరోజ్ ను గ్రామ ముస్లిం మతపెద్దలు గ్రామస్తులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. భీమవరం గ్రామ ముస్లిం మతవల్లి అబ్దుల్ వహాబ్ మాట్లాడుతూ భీమవరం గ్రామంలో శాశ్వత ముస్లిం స్మశాన వాటికలేకపోవడంతో ఎవరైనా మృతిచెందితే ముస్లిం సోదరులు తీవ్ర ఇబ్బందులు పడేవారన్నారు. ఈ విషయాన్ని ఎన్ఎండి.ఫిరోజ్‌కు తెలియజేయగానే స్పందించి ఎన్నో అవాంతరాలను అధిగమిస్తూ ప్రభుత్వం తరపున ఒక ఎకరా 60సెంట్లు విలువైన భూమిని కేటాయించడంలో కీలకపాత్ర పోషించారన్నారు. ముస్లిం స్మశాన కమిటీకి ప్రభుత్వ గుర్తింపు వచ్చేలా విశేషంగా కృషి చేశారన్నారు. ఆయన చొరవతోనే ముస్లింల స్మశానవాటిక అభివృద్ధి, ప్రహారీగోడ నిర్మించేందుకు రాష్ట్రమంత్రి ఎన్ఎండి.ఫరూక్ సూచనలతో రూ.66లక్షలు మంజూరైనాయని, ముస్లిం సమాజం ఎప్పటికి ఎన్ఎండి.ఫరూక్‌కు కుటుంబసభ్యులకు రుణపడి ఉంటుదని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్ఎండి.ఫిరోజ్ మాట్లాడుతూ భీమవరం ముస్లిం సోదరుల సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రభుత్వంచే ఈ స్థలాన్ని కేటాయించామన్నారు. ఆ స్థలంలో స్మశానవాటిక అభివృద్ధి, ప్రహారీగోడ నిర్మించేందుకు మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి.ఫరూక్ రూ.66లక్షల నిధులు మంజూరు చేయించారన్నారు. ఈ నిధులతో గ్రామ ముస్లిం సోదరుల స్మశానవాటిక సమస్య శాశ్వతంగా పరిష్కరించబడిందన్నారు. అలాగే భీమవరం గ్రామాభివృద్ధికి రాష్ట్ర మంత్రి ఎన్ఎండి.ఫరూక్, తాను స్వయంగా కట్టుబడి ఉన్నామన్నారు. భీమవరం గ్రామ ప్రజలకు ఏ సమస్య వచ్చినా నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఎన్ఎండి. ఫిరోజ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భీమవరం గ్రామ ముస్లిం మతపెద్దలు, స్థానిక టిడిపి నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి పైప్ లైన్ లపై పెంటదిబ్బలు వేస్తే కఠిన చర్యలు

## ఇన్చార్జి ఈవో పి ఆర్ డి బాలన్న వెల్లడి



**చిప్పగిరి, ఏప్రిల్, 25, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన చిప్పగిరి తో పాటు మండలంలో ఏ గ్రామంలో గాని మంచినీటి పైప్లైన్లపై పెంట దెబ్బలు వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, పోలీసు కేసులు నమోదు చేయిస్తామని ఇన్చార్జి ఈవోపీఆర్డి బాలన్న హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రమైన చిప్పగిరిలో కొత్త చర్చి దగ్గరలో కొండాగేరి ఎస్సీ బీసీ కాలనీ వెళ్లే రహదారిపై సిసి రోడ్డు పక్కన ఉన్న పైప్ లైన్ పై పెంటదిబ్బలు వేయడంతో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని వెంటనే స్పందించి జెసిబి తో పైప్ లైన్ పై ఉన్న పెంటను తొలగించారు. తిరిగి పైప్లైన్ పై పెంట దిబ్బలు వేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ గ్రామస్తులు సహకరించాలని కోరారు. పైప్లైన్ పై పెంటదిబ్బలు వేయడం వల్ల పైపులు దెబ్బతిని లీకేజీ ఏర్పడి త్రాగునీటిలో కలిసితనీరు ప్రవహించి ప్రజలు వివిధ రకాల రోగాల బారిన పడే అవకాశం ఉందన్నారు .దీంతో ప్రతి ఒక్కరూ పబ్లిక్ ప్రభుత్వ స్థలాల్లోనా, త్రాగునీటి పైపులైన్ల పైన పెంట దిబ్బలు వేయడం మానుకోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తే పంచాయతీరాజ్ యాక్ట్ చట్ట ప్రకారం ఎవరైనా సరే చర్యలు తప్ప ఉన్నారు.

# నిర్మళమైన భక్తి హృదయాన్ని పవిత్రంగా మారుస్తుంది

## : డాక్టర్ మల్లు వెంకటరెడ్డి



**నందికొట్కూరుటౌన్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** నిర్మళమైన భక్తి మనసును శుద్ధి పరచి హృదయాన్ని పవిత్రంగా మార్చుతుందని తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ అధ్వర్యంలో నందికొట్కూరు పట్టణంలోని కోటా వీధిలో వెలసిన శ్రీ వీరభద్రస్వామి దేవస్థానంలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక అధ్యాత్మిక సాంస్కృుతిక కార్యక్రమాలు శుక్రవారం ముగిశాయి. ఈ సందర్భంగా గోపూజ, కుంకుమార్చనలు నిర్వహించారు. మూడు రోజుల పాటు వీరం నాగేశ్వరరెడ్డి తరిగొండ వెంగమాంబ సేవాసమితి అధ్యక్షులు పసుపులేటి నీలిమ, అసిస్టెంట్ ప్రొఫెసర్ పార్వతి చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను విశేషంగా అకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో దర్మ ప్రచార మండలి సభ్యులు అంబటి శివశంకర్‌రెడ్డి, అర్చకులు గురు బసయ్య, మంజునాథ, అలయ కమిటీ అధ్యక్షులు సాపూరు శంకరప్ప, మహిళా మండలి అధ్యక్షురాలు పార్వతమ్మ, మహిళా మండలి వ్యవస్థాపక అధ్యక్షురాలు కాళ్లూరి లక్ష్మి, స్కాలర్స్ పాఠశాల నిర్వాహకులు కాళ్లూరి శివప్రసాద్, ఉపాధ్యక్షులు వరలక్ష్మి, సోమిశెట్టి లత, శెట్టి గిరిజ, శెట్టి రేణుక, రాధ, మల్లేశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బకు బిక్షాటన చేసే మహిళ మృతి

**కోవెలకుంట్ల, ఏప్రిల్ 25,ప్రభాతవార్త**



కోవెలకుంట్ల పట్టణంలోని బిక్షాటన చేసే పుల్లమ్మ వడ దెబ్బ సోకి శుక్రవారము మృతి చెందినదని యస్ఐ మల్లికార్జునరెడ్డి చెప్పారు. మొదటి ఈమె అనాద శవంగా గుర్తించాము అయితే తీరి వివరాలు సేకరించగా ఈమె రుద్రవరము మండలంలో రెడ్డిపల్లె నివాసిగా తేలడము అమె కుమారుడిని పిలిపించి శవాన్ని అప్పగించామని యస్ఐ చెప్పారు.

# పాఠశాల టాపర్ తల్లిదండ్రులను అబినందించిన యాజమాణ్యం



**కోవెలకుంట్ల, ఏప్రిల్ 25,ప్రభాతవార్త :** కోవెలకుంట్ల పట్టణంలోని ప్రగతి పబ్లిక్ పాఠశాల్లో 10వ తరగతిలో 576మార్కులు సాదించిన బి.లక్ష్మికార్తీకను పాఠశాల యాజామాణ్యము అయిన కరస్పాడెంట్ దంపతులు యస్ఎ గఫూర్, హారీఫాబేగంలు అబినందించారు. ఈసందర్బముగావారు మాట్లాడుతూ మార్చిలో నిర్వహించిన 10వ తరగతి పరీక్షలకు పట్టణంలోని ప్రగతి పబ్లీస్ స్కూలు నుండి 38మంది హాజరు కావడము జరిగింది. అందులో పాఠశాల టాపర్ బి.లక్ష్మికార్తీకకు 600కుగాను 576 రావడముతో అ బాలిక ప్రగతి పబ్లిక్ స్కూలును ప్రగతిపథములోకి తీసుకుని వెల్లడము జరిగిందని పాఠశాల యాజమాణ్యము చెప్పారు.ఈ బాలిక ఉయ్యాలవాడ మండలంలోని మాయలూరు గ్రామానికి చెందిన మోహన్‌యాదవ్, వెంకటరమణమ్మ దంపతుల కుమార్తె అన్నారు. ఈ బాలిక తల్లిదండ్రులు విద్యను అందించడానాకి గ్రామం వదలి కోవెలకుంట్లలోనే నివాసము ఉండి విద్యాబ్యాసాన్ని కొనసాగించారిన అందుకే వారి కళలను, పాటశాల ఖ్యాతిని లక్ష్మికార్తిక నిలబెట్టిందన్నారు. అలాగే పాఠశాల్లో 571, 567 మార్కులు కూడా సాదించారని చెప్పారు. వీరితో పాటు పరీక్షకు హాజరైన విద్యార్థులులో 550కిపైగా 11 మంది సాదించగా 500కుపైగా మార్కులు సాదించిన వారు 18 మంది ఉన్నారని చెప్పారు. అందులో బాగంగనే శుక్రవారము లక్ష్మికార్తీకతో వారి తల్లిదండ్రులైన బి.మోహన్‌యాదవ్,వెంకటరమణమ్మ దంపతులను అబినందించామన్నారు. ఇలాంటి బాలికల వల్లనే పాఠశాలకు, అ బాలికను కన్న తల్లిదండ్రులకు కీర్తి లబిస్తుందని చెప్పారు.

# పదిలో పరాజయం అయిన వారికి గణితము నేటి నుండి బోదిస్తాం



**కోవెలకుంట్ల, ఏప్రిల్ 25,ప్రభాతవార్త :** పదవ తరగతి పరీక్షలో గణితము(లెక్కలు) ఫెయిల్ అయిన విద్యార్థినీ విద్యార్థులకు నేటి నుండి ట్యాషన్ బోదించడము జరుగుతుందని సప్తగిరి పాఠశాల కరస్పాడెంట్ నాగేశ్వరరెడ్డి చెప్పారు. పదవ తరగతి పరీక్షలో చాలా మంది విద్యార్థులు తప్పి పోయారని అలాంటి వారికి శనివారము ఉదయం నుండి మాపాఠశాలలో ట్యాషన్ బోదిస్తామని చెప్పారు.మా పాఠశాలకు సంబందించిన విద్యార్థులేకాకుండా ఏ పాఠశాలకు సంబందించిన వారైన సరే ట్యాషన్ బోదించడము జరుగుతుందని చెప్పారు. అలాగే తాను మ్యాస్ బెదించిన పిదప ఇన్‌స్టంటుకు హాజరు అయితే తప్పకుండా విజయం సాదిస్తారని అయన భరోసా ఇచ్చారు. నా సెల్‌నెంబరు 9491525940 అని చెప్పారు.

# ప్రపంచ మలేరియా అరోగ్యదినోత్సవ ర్యాలీ

**కోవెలకుంట్ల, ఏప్రిల్ 25,ప్రభాతవార్త**



ంప్రపంచ మలేరియా అరోగ్యదినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక పిహెచ్‌సి పరిదిలోని కోవెలకుంట్లలో ర్యాలీ చేశారు ఈర్యాలీ సిహెచ్‌సి డాక్టరు సుజాత, మాయలూరు డాక్టరు రాబర్టుకెన్నెడీ మలేరియా సబ్ యూనిట్ అఫీసరు విశ్వనాదు కమ్యునిటీ హెల్త్ అఫీసరు గిరిజ అద్వర్యంలో నిర్వహించారు.మలేరియాను నిర్మేలనకు తీసుకోవల్సిన జాగ్రత్తలను తెలిపే స్లొగన్స్‌ను సలుకుతూ ర్యాలీ మరియు మానవామారము చేపట్టారు.

# కనకయ్య జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో



**నంద్యాల, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** 25 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థుల ఆత్మీయసమ్మేళనం జిల్లా పరిషత్ కనకయయ కొట్టాల నందు శు క్రవారం నిర్వహించారు. 1999-2000 సంవత్సరానికి చెందిన పదవతరగతి విద్యార్థుల పూర్వవిద్యార్థుల సమ్మేళనం తాము చదువుకున్న పాఠశాలలో నిర్వహించారు. విద్యను బోధించి ఉన్నతస్థితికి కారణమైన గురువులను మరిచిపోకుండ ఉపాధ్యాయులందరు హాజరుకాగా వారిని గౌరవిస్తూ ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో పూర్వవిద్యార్థులందరు పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి ఆర్గనైజర్లుగా రవికుమార్, భాస్కర్, పరమేశ్వరుడు, వెంకటరత్నం, రాములు వ్యవహరించి కార్యక్రమాన్ని విజయంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరున ధన్యవాదాలు తెలియజేశారు. పూర్వవిద్యార్థులు కుటుంబసభ్యులతో కలిసి కార్యక్రమంలో పాల్గొని పూర్వవిద్యార్థుల సమ్మేళనానికి ప్రత్యేకతను చాటారు. 25సంవత్సరాల తర్వాత కలిసిన పూర్వవిద్యార్థులు ఒకరి యోగక్షేమాలు మరొకరు తెలుసుకుని కొన్ని గంటలపాటు సరదాగా గడిపారు. పాతజా ్ఞపకాలను గుర్తు చేసుకుంటూ మధురానుభూతులు పొంది అవి మరపురానిరోజులని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొ ్గన్నారు.

# ఇస్కాల గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కరించాలి



**పాములపాడు (రూరల్), ఏప్రిల్ 25, ప్రభాతవార్తః** ఇస్కాల గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కరించాలని జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల నాగరాజు అధికారులను కోరారు. ఆయన ఇస్కాల గ్రామంలోని దళిత వాడను సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దాదాపు ఐదు నెలల నుండి ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్య ఉందని పైపులైన్లు సరిగా లేవని కొత్త పైపులైన్లు వేసి తక్షణమే అధికారులు త్రాగునీటి సమస్యను పరిష్కరించాలన్నారు. లేనిపక్షంలో నందికొట్కూరు ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు.

# నాయిబ్రహ్మణుల అభివృద్ధి సిఎం చంద్రబాబుతోనే సాధ్యం



**కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 25, ప్రభాతవార్తః** నాయిబ్రహ్మణుల అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యమని ఆంధ్రప్రదేశ్ నాయి బ్రహ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పాలకవీటి విజయకుమార్ అన్నారు. ఆలయాల్లో పనిచేసే నాయి బ్రహ్మణుకలు నెలవారి భృతిని రూ.25 వేలకు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ-44,6 ఏ కేటగిరి కింద దేవాలయాల్లో కేశఖండనలో పనిచేస్తున్న వారికి వర్తించేలా జీవో జారీచేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి, దేవాదాయశాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డికి, కూటమి ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ నాయి బ్రహ్మణ సోదర సోదరిమణుల తరుపున ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయి బ్రహ్మణ సాధికార సమితి జిల్లా కార్యదర్శి ప్రతాప్ మరియు హరి నాగేంద్ర, నాయిబ్రహ్మణ సవిత సమాజం నాయకులు సుధాకర్, నాగరాజు, రవికుమార్, మధు, టిడిపి బిసిసెల్ రాష్ట్ర ప్రచారకార్యదర్శి వెంపెంట రాంబాబు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్పౌజ్ ఫింఛన్‌లకు ధరఖాస్తు చేసుకోండి



**పాములపాడు (రూరల్), ఏప్రిల్ 25, ప్రభాతవార్తః** పాములపాడు మండలంలోని వివిధ గ్రామాల్లో భర్త పెన్షన్ పొందుతూ మరణించినట్లయితే వారి భార్యలు పెన్షన్ల కొరకు ధరఖాస్తు చేసుకోవాలని ఎంపీడిఓ చంద్రశేఖర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ 01-12-2023 నుండి 31-10-2024 మధ్య కాలంలో వృద్దాప్య పెన్షన్ పొందుతూ మరణించిన వారి భార్యలు పెన్షన్ కొరకు ధరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. పాములపాడు మండలంలోని వివిధ గ్రామాల్లో మొత్తం 102 మంది పెన్షన్‌పొందుతూ చనిపోయారని వారి ప్లేస్‌లో అర్హత గల వారు ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఉపాధి పనుల పరిశీలనః పాములపాడు గ్రామంలో ఉపాధిపనులను ఎంపీడిఓ చంద్రశేఖర్ శుక్రవారం పరిశీలించారు. ఎండలు అధికం కావడంతో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఉపాధి కూలీలకు సూచించారు. తాగునీరు వేడి కాకుండా బాటిల్‌కు బట్టచుట్టుకొని నీటిలో వుంచుకోవాలన్నారు. ఉదయం పూటను పనులు చేయాలన్నారు. రూ.300 కూలీ పడేవిధంగా కొలతల ప్రకారం పనులు చేసుకోవాలన్నారు.

# హరిహర క్షేత్రాన్ని సందర్శించిన ప్రముఖ వ్యాపార దిగ్గజ్జాలు



**కోడుమూరు,ఏప్రిల్ 25, ప్రభాతవార్త ః** కోడుమూరు పట్టణంలో నిర్మాణంలో ఉన్న హరి హర క్షేత్రమైన శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణాలను శుక్రవారం ప్రముఖ వ్యాపార దిగ్గాజాలు సందర్శించాయి. వీరి వెంట ఆలయ చైర్మన్ ఎద్దుల మహేశ్వరరెడ్డి ఉంటూ ఆలయ నిర్మాణాలను గురించి వివరించారు. రాబోయే రోజుల్లో ఇక్కడి ఆలయంకు ప్రత్యేకతను సంతరించుకుటుందన్నారు. ఇక్కడ ఉన్న దశావతారాల విగ్రహాలు,అష్టాదశ శక్తి పీఠం,అమ్మవార్ల విగ్రహాలు,ఆలయ గోపురాలు,రాతి ద్వారాలు,రాతి ప్రవహారీ గోడల నిర్మాణాలు అత్యాద్భుతంగా ఉన్నాయన్నారు. అంతే గాక ఇక్కడ నిర్మాణ కార్యక్రమాలను రూపుదిద్దే శిల్పుల కళ ప్రతి ఒక్కరిని అబ్బురపరుస్తుందన్నారు. ఈ పర్యటనలో వ్యాపార దిగ్గజ్జాలు శరవణన్,రాయలసీమ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శ్రీధర్,అమర్‌నాథ్‌రెడ్డి ఉన్నారు. వీరి వెంట ఆలయ ధర్మకర్తలు ఎద్దుల సురేంద్రరెడ్డి,ఎద్దుల సూర్యారెడి ్డ,ఎద్దుల సత్యారెడ్డి,పెనుమాడ రాజశేఖర్,పాటిల్ తిమ్మరెడ్డి,విజయ్ సారధి,కిషోర్,గంగాధర్,మధు,విష్ణువర్ధన్‌రెడ్డి,ఎస్.జి దామోదర్ తదితరులు ఉన్నారు.

# పశువులు మనుషుల జీవితాల్లో అంతర్భాగం

**రుద్రవరం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త**



పశువుల పెంపకం చేపట్టడం ద్వారా రైతులకు లాభదాయకమని, పశువులు మనుషుల జీవితాలలో అంతర్భాగమని ఎంపిడిఓ భాగ్యలక్ష్మి అన్నారు. మండలకేంద్రమైన రుద్రవరంలోని పశువైద్యశాల ఆవరణంలో ప్రాంతీయ పశువైద్యశాల సహాసంచాలకులు గిడ్డయ్య ఆధ్వర్యంలో మండల పశువైద్యాధికారి మనోరంజన్‌ప్రతాప్, పశువైద్యసిబ్బంది ప్రపంచ పశువైద్య దినోత్సవాన్ని ముందస్తుగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపిడిఓ మాట్లాడుతూ పశువుల పెంపకం ద్వారా కలిగే లాభాలను వివరించారు. పశువైద్యసిబ్బంది సేవలపట్ల హర్షం వ్యక్తం చేశారు. పశువైద్యాధికారి మనోరంజన్ ప్రతాప్ పశువైద్యసేవలు, ప్రభుత్వం ద్వారా అందుతున్న పథకాలను వివరించారు. పశువైద్యాధికారి బాలాజీనాయక్ మాట్లాడుతూ 1962 సేవలను ప్రజలకు అందుబాటులో ఉంచామన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఎస్టీఆర్ అధికారి దుర్గాప్రసాద్, ఏఓ సుబ్రమణ్యం, సీనియర్ అసిస్టెంట్ షుద్రక్‌బాబు, గోపాలమిత్రలు, ఎహెచ్ఎలు, 1962 సిబ్బంది ఫరూక్, చంద్ర, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# మలేరియా పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**రుద్రవరం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త**



మలేరియా పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి బాబు తెలిపారు. మండల పరిధిలోని నరసాపురం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నందు ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా శుక్రవారం అధికారులు, సిబ్బంది మలేరియాపై ప్రజలకు అవగాహన కల్పించారు. మలేరియా నివారణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్యాధికారులు సిబ్బంది, ప్రజలకు వివరించి ర్యాలీ నిర్వహించారు. దోమకాటువలన వచ్చే వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించడంలో తమ వంతు పాత్రను పోషిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో నరసాపురం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సిబ్బంది, ఆశ కార్యకర్తలు, ప్రజలు పాల్గొ ్గన్నారు.

# ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారికి నివాళులు

**కొలిమిగుండ్ల, ఏప్రిల్25, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ కాలనీకి చెందిన పలువురు జమ్ముకశ్మీర్‌లోని పహల్గాం ప్రాంతంలో ఉగ్రవాదులు జరిపిన నరమేధంలో మన దేశానికి చెందిన 26 మంది భారతీయులు అమరులైనారు. శుక్రవారం ఎంఎస్పీ నాయకులు అమరులైన వారికి గుర్తుగా కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యాటకులను కాల్చి చంపడం పిరికిపంద చర్య అని కేంద్ర ప్రభుత్వం కాల్పులకు పాల్పడిన ఉగ్రవాదులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ మండల అధ్యక్షులు గోపాల్‌గారి దస్తగిరి, ఎంఎస్పీ మండల సీనియర్ నాయకులు నారాయణ, గోపాల్, బాషా, మంద వెంకటేశ్వర్లు, చెంచుగాళ్ల చిరంజీవి, చిన్న పుల్లన్న తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలకు త్రాగునీరు అందించే చర్యలు చేపడతాం

**హోళగుంద ఏప్రిల్, 25, ప్రభాతవార్త :**



మండలంలోని అన్ని గ్రామాలలో త్రాగునీరు అందించే విధంగా చర్యలు చేపడతామని ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ రామ్ లీలా అన్నారు ఈ సందర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ మండల పరిధిలోని ముద్దటమాగి గ్రామంలో కొత్త ఊరిలో త్రాగునీరుకి తీరా ఇబ్బందులు ఎదుర్కొనే వారన్నారు దాన్ని గమనించి పంచాయతీ సెక్రెటరీ రాజ్ కుమార్ సర్పంచ్ కలిసి పదివేల లీటర్ల సామర్థం గల ట్యాంకులు నిర్మించామన్నారు గ్రామ నిధులు 15 ఫైనాన్స్ ఈ పనులు చేపడుతున్నట్లు వారు పేర్కొన్నారు అలాగే ఒక కిలోమీటర్ పైప్లైన్ చేయించి గ్రామంలో నీటి ఎద్దడి తలెత్తకుండా చేశామన్నారు అనంతరం పొన్నూరు పొన్నూరు క్యాంపు నాగరకన్వి గ్రామాల్లో పర్యటించి గ్రామాల్లో నీటి సమస్యలపై సర్పంచ్ గ్రామస్తులతో చర్చించమన్నారు ఈ గ్రామాలైన నీటి సమస్య ఉంటే తీసుకోవాలని వారి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పొన్నూరు పున్నూరు క్యాంపు నాగరకన్వి ముద్దటమాగి సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు గ్రామస్తులు పాల్గొన్నారు

# జమ్ముకాశ్మీర్‌లో పర్యాటకులపై దాడిపట్ల ముస్లిం సంఘాల నిరసన



**ఆళ్లగడ్డ, ఏప్రిల్ 25, ప్రభాతవార్తః** జమ్ముకాశ్మీరులోని పహల్గాం వద్ద పర్యాటకులపై సాయుద ముస్కరుల దాడిని ఆళ్లగడ్డ ముస్ ్లం సంఘ నాయకులు తీవ్రంగా ఖండిచారు. శుక్రవారం ఆళ్లగడ్డ పట్టణంలోని మసీదులో ప్రార్థనలు నిర్వహించి అనంతరం శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఈసందర్బంగా ఆళ్లగడ్డ మండల ప్రభుత్వ ఖాజీ మహమ్మద్ జాఫర్ సాధిక్ ఆళ్లగడ్డముస్లీం వేల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అమీర్ బాషాలు మాట్లాడుతూ ఇది అత్యంత హేయమైన చర్య అన్నారు. ఇస్లాంలో ఇటువంటి మతపరమైన చర్యలకు తావులేదని వారు తెలిపారు.

# పీజీ ఎంట్రెన్స్ మరియు పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ

**కర్నూలు విద్య, ఏప్రిల్ 25, ప్రభాతవార్తః**

స్థానిక క్లస్టర్ విశ్వవిద్యాలయ పరిధిలోని ప్రభుత్వ డి గ్రీ కళాశాలలో డిగ్రీ తృతీయ సంవత్సరం పూర్తిచేసి పీజీ సెట్ మరియు పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యే విద్యార్థులకు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉచిత శిక్షణ తరగతుల ప్రారంభ సమావేశంలో ప్రిన్సిపాల్ ఎం ఇందిరాశాంతి తెలిపారు. ఎంతో అనుభవం కలిగిన కళాశాల అధ్యాపకులు ఈ తరగతులు బోధిస్తారని విద్యార్థులు తప్పనిసరిగా హాజరయి పీజీ సెట్‌లో మంచి ర్యాంకులు సాధించాలని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జె హేమంత్, ఏ సత్యనారాయణ విద్యార్థులకు సూచించారు. కేరీర్ గైడెన్స్ సెల్ కమిటీ మరియు కళాశాల ఐక్యూఏసీ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో ఐదు రోజుల పాటు ఉదయం నుండి సాయంత్రం వరకు తరగతులు నిర్వహించబడతాయని కమిటీ కనీ ్వనర్లు ఆదినారాయణరెడ్డి, డా.ఫకృన్నిసా బేగం తెలిపారు. ఈకార్యక్రమంలో అకాడమిక్ కో ఆర్డినేటర్ ఏ వెంకటస్వామి, డా.మాదన ్న తదితరులు పాల్గొన్నారు.

# డిఎస్పీని కలిసిన ఎన్‌టిఎఫ్ నాయకులు

**ఆదోని అర్బన్,ఏప్రిల్ 25,ప్రభాతవార్త**



డిఎస్పీ హేమలతను నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాయలసీమ రీజినల్ ఇంచార్ ్జ మోపిరి సూర్య ఎరుకుల శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా సూరి ఎరుకుల మాట్లాడుతూ ఆదోని డివిజన్‌లో ఎరుకుల కుటుంబాలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను డిఎస్పీ హేమలతకు వివరించినట్లు తెలిపారు. ముఖ్యంగా వారి జీవన విధానాన్ని మార్చేలా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. నిరుపేద ఎరుకుల కులస్థుల జీవనం పందుల పెంపకంపై ఆధారపడి ఉందన్నారు. ఈ మద్యన చాలావరకు పందులు దొంగల కాటుకు గురయ్యాని దీంతో పెంపకదారులు రూ.లక్షల్లో నష్టపోయారన్నారు. కొందరు గుర్తుతెలియని వ్యక్తులు పందులు,మేకలు,గొర్రెలు,కోళ్లను దొంగలిస్తున్నారని వారిపై నిఘా ఉంచి వారిని పట్టుకుని మా ఆర్థిక వనరులను కాపాడాలని చెప్పడం జరిగిందన్నారు. అనంతరం డిఎస్పీ హేమలతకు జ్ఞాపికను అందచేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# మలేరియా అంతం మనతోనే



**ఆళ్లగడ్డ, ఏప్రిల్ 25, ప్రభాతవార్తః** మలేరియా అంతం మలేరియా పట్ల అవగాహన కల్పించే మనతోనే అనే కార్యక్రమం ద్వారా జరుగుతుందని వైద్యాధికారి జిజె నరసింహ, ఆరోగ్య విస్తరణాధి కారి వి దస్తగిరిరెడ్డి సభ్యునిట్ అఫీసర్ వై శివచంద్రారెడ్డిలు తెలిపారు. శుక్రవారం ప్రపంచ మలేరియా దినోత ్సవం సందర ్భంగా ఆళ్లగడ్డ పట్టణంలోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వద్ద మలేరియా అంతం మనతోనే అనే కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అర్బన్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నుండి ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ఈసందర ్బంగా వారు డ్రై డే ఫ్రైడే అంటే ప్రతి శుక్రవారం నిర్వహించే ఒక ప్రత్యేక కార్యక్రమం అని ముఖ్యంగా దోమలద్వారా వచ్చే వ్యాధుల నివారణ కోసం ప్రజలకు అవగాహన కలి ్పంచడం నీటిని శుభ్రంగా ఉంచడం ద్వారా వ్యాధులు వ్యాప్తి కాకుండా చూడడం లక్ష్యంగా ఉంటుందన్నారు. మలేరియా వ్యాధి నిర్మూలన ప్రజల్లో వ్యాధి పట్ల అవగాహన కల్పించడం ఈదినోత్సవ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. కూలర్లు, ఫ్రీజ్, ట్యాంకులు వంటి వాటిలో నీరు నిల్వ ఉంచవద్దని ఇంట్లో ఎక్కడా నీరు నిండితే అక్కడ మట్టితో నింపాలని ఆ నీటిలో కిరోసిన్ పిచికారి చేయాలన్నారు. అధిక జ్వరం వణుకుతూ వస్తుంటే వెంటనే వైద్యుని ్న సంప్రదించాలని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ కెఎస్ శాంతి, ల్యాబ్ టెక్నిషియన్, ఫార్మసిస్టు, సచివాలయం ఎఎన్ఎంలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థులకు స్వాగతం




**కర్నూలు విద్య, ఏప్రిల్ 25, ప్రభాతవార్తః**

క్లస్టర్ విశ్వవిద్యాలయ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాని ఏప్రిల్ 26న నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం ఇందిరాశాంతి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థి కమిటీ కన్వీనర్ డా.కేజి మల్లిఖార్జున మాట్లాడుతూ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం ఇందిరా శాంతి ఆధ్వర్యంలో ఈసమావేశం జరుగుతుందని పూర్వ విద్యార్థులందరు పెద్ద సంఖ్యలో హాజరయి కళాశాల అభివృద్ధికి అభ్యున్నతికి తగు సూచనలు, సలహాలు ఇవ్వాలని కళాశాల సమస్యల పరిష్కారానికి తగిన మార్గాలు తెలియజేయాలని కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం ఇందిరా శాంతి తెలిపారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు ప్రజా ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొంటారని పూర్వ విద్యార్థులందరు పెద్ద సంఖ్యలో హాజరయి ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కళాశాల అభివృద్ధిని కోరుకుంటున్న వ్యక్తులందరికి సాధరణ స్వాగతం పలుకుతున్నట్లు తెలిపారు.

# జిల్లా విపత్తు నిర్వహణ ప్రణాళికకు నివేదికలు ఇవ్వండి : జిల్లా కలెక్టరు

**నంద్యాల, ఏ ప్రిల్ 25, ప్రభాతవార్త ప్రతినిధి**
ప్రకృతివైపరీత్యాలు సంభవించినప్పుడు కలిగే నష్టాలను నివారించడానికి వ్యూహాత్మక ప్రణాళిక సిద్ధం చేసేందుకు నివేదికలు ఇవ్వాలని జిల్లా కలెక్టరు జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా విపత్తు నిర్వహణ ప్రణాళిక-నివారణ ముందస్తు జాగ్రత్త చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జాయింటుకలెక్టర్ విష్ణుచరణ్, డిఆర్‌ఓ రామునాయక్, స్పెషల్‌డిప్యూటీ కలెక్టర్లు, ఆర్‌డిఓలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టరు మాట్లాడుతూ గత సమావేశంలో ప్రకృతి వైపరీత్యాలు, భారీవర్షాలు, వదరలు, తదితర విపత్తుల నుంచి సంరక్షించుకునేందుకు తీసుకోవాల్సిన అంశాలపై యాక్షన్ టేకెన్ రిపోర్టు ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులు అందజేయాలన్నారు. బదిలీ అయిన అధికారుల ఫోన్‌నెంబర్లు ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 2007, 2009లో చామకాలువకు



వరదలు సంభవించి నంద్యాల పట్టణం సాధారణ స్థితికి రావడానికి 20రోజుల సమయం పట్టిందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో అలాంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తే వాటినివారణకు పకడ్బందీ చర్యల నివేదికను ఇవ్వాలన్నారు. వాగులు, వంకలు కుందూనదిలో కలవడం తదితర వాటిపై దృష్టిసారించి నివేదకలు ఇవ్వాలన్నారు. జిల్లాలో 21వాగులు 54 గ్రామాల రహదారులకు అనుసంధానమై ఉన్నాయని వాటి పటిష్టతకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్‌ఆర్‌బిసి, తెలుగుగంగ, కెసికెనాల్, తదితర సాగునీటి కాలువలపై సరైన ట్రాక్ ఏర్పాటుతో పాటు వాగుల బండ్ పటిష్టతపై ఇరిగేషన్ అధికారులు నివేదకలు ఇవ్వాలని ఆదేశించారు. జిల్లాలోని 80 ఆటోమేటెడ్ వాతావరణ కేంద్రాలపై ఎప్పటికప్పుడు తనిఖీచేసి పనిచేసేలా చర్యలు తీసుకోవాలని సిపిఓను కలెక్టరు ఆదేశించారు. మత్స్యశాఖకు సంబంధించి 130 మైనర్‌ఇరిగేషన్ ట్యాంకుల్లో ఫిషింగ్ చేస్తున్నారని, సదరు ట్యాంకులను ఉపాధిహామీ క్రింద బలోపేతం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్‌కు సంబంధించి హెవీ గేజ్ వచ్చినప్పుడు తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు నీటికి సంబంధించి చిన్న సమస్య తలెత్తకుండ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో 27,203 మట్టి ఇళ్లు ఉన్నాయని వర్షాల వల్ల కూలిపోయే ప్రమాదం ఉందన్నారు. ఎక్కువశాతం బనగానపల్లెలో 6వేల వరకు మట్టి ఇళ్లు ఉన్నాయన్నారు. అందులో అర్హత ఉన్నవారికి ఇళ్లు నిర్మించి ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టరు ఆదేశించారు.

# బాల్య వివాహాలు అరికట్టాల్సిన భాధ్యత అందరిది

**– జిల్లా బాలల సంరక్షణాధికారి డి.స్వప్నప్రియదర్శిని**

**నందికొట్కూరు,ఏప్రిల్ 25,ప్రభాతవార్త:**
బాల్య వివాహాలు చేయడం చట్టారిత్యా నేరం అందుకు ప్రోత్సాహించిన వారు కూడా బాల్య వివాహాల నిషేద చట్టం 2006 ప్రకారం రూల్స్ 2023 ప్రకారం శిక్షార్హులని కావున బాల్య వివాహాలను అరికట్టాల్సిన భాధ్యత మనందరిపై ఉందని జిల్లా డబాలల సంరక్షణాధికారి డి.స్వప్నప్రియదర్శిని తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ఎంఆర్‌సి భవనం నందు మున్సిపల్ స్థాయిలో బాల్య వివాహాల నిర్మూలనపై మున్సిపల్ కమీషనర్ అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరయిన జిల్లా అధికారిణి డి.స్వప్న ప్రియదర్శిని. మున్సిపల్ కమీషనర్ ఎస్.బేబి మాట్లడుతు ఆడపిల్లకు 18 ఏళ్ళు, అబ్బాయికి 21 ఏళ్ళు నిండి ఉండాలని, అంతలోపు పెళ్ళి చేస్తే దాన్ని బాల్య వివాహముగా పరిగణిం




చబడుతుందని,18 ఏళ్ళలోపు వివాహాలు జరిగితే చాల రకాల ఆరోగ్య సమస్యలు వస్తాయన్నారు..తల్లిదండ్రులు తమ పిల్లలను చదివించాలన్నారు. ఈ నెల అక్షయ తృతీయ మరియు వేసవి కాలపు సెలవులు కావున బాల్య వివాహాలు ఎక్కువ జరిగే అవకాశం ఉందన్నారు. మహిళా పోలీసులు,మెప్మా నుంచి ఆర్పీలు,వీఆర్వోలు,అంగన్వాడీ,ఆశవర్కర్లు,, స్కూల్ ఉపాధ్యాయులు బాల్య వివాహాలపై ప్రజలకు అవగామాన కల్పించాలని వారు తెలిపారు. ఎక్కడైన బాల్య వివాహాలు జరుగుతున్నాయని తెలిసిన వెంటనే చైల్డ్‌హెల్ప్‌లైన్ 1098కి, పోలీసు హెల్ప్‌లైన్ 100కి, ఉమెన్‌హెల్ప్‌లైన్ 181 నంబర్లకు సమాచారం ఇవ్వాలని తెలిపిన వారి పేర్లు గోప్యంగా ఉంచబడుతుందని శ్రీనివాస్ తెలిపారు. సిడిపిఓ కోటేశ్వరి మాట్లాడుతు బాల్య వివాహాల నివరణకు ఒక ప్రణాళిక ద్వారా ముందడుగు వేయాలని, అలాగే బాలికల చదువు గురించి వారి తల్లిదండ్రులకు అవగాహాన కల్పించాలని,కిషోర బాలికలతో గ్రూపులను తయారు చేసి బాలికలకు బాల్య వివాహాలపై అవగాహాన పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇస్కాల గ్రామంలో పొగాకు దగ్ధం

**– రూ.10 లక్షలు నష్టం**



**పాములపాడు (రూరల్), ఏప్రిల్ 25, ప్రభాతవార్తః**
ఇస్కాల గ్రామంలో ప్రమాదవశాత్తు చేతికి వచ్చిన పొగాకు పంట దగ్ధం అయి రైతులకు రూ.10 లక్షల వరకు నష్టం వాటిల్లింది. స్థానికుల వివరాల మేరకు గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు మూడు ఎకరాలు కౌలుకు తీసుకొని పొగాకు సాగుచేశాడు, అదేగ్రామానికి చెందిన ప్రసాద్, బన్నూరు శివ, పొగాకు వేశారు. పంటను కోసి తోర్నాలు వేశారు. శుక్రవారం మధ్యాహ్నం ప్రమాదవశాత్తు నిప్పంటుకొని పూర్తిగా దగ్ధం కావడంతో రైతులు తీవ్ర అవేదనకు గురయ్యారు. దాదాపుగా వెంకటేష్‌కు రూ.5 లక్షలు, ప్రసాద్, శివుడుకు కలిపి రూ.5 లక్షలు నష్టం వాటిల్లిందని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

# లద్దగిరిలో వడదెబ్బకు ఉపాధి కూలీ మృతి

**కోడుమూరు,ఏప్రిల్ 25, ప్రభాతవార్త ః**



కోడుమూరు మండలం లద్దగిరి గ్రామంలో శుక్ర వారం మధ్యాహ్నం ఉపాధి కూలీ పట్టె చిన్న రాముడు (36) వడదెబ్బకు మృతి వాతకు గురయ్యాడు. వివ రాలు ఇలా ఉన్నాయి. గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులకు వెళ్లిన పట్టె చిన్న రాముడు పని చేస్తుండగానే మండే ఎండలకు హఠాత్తుగా కుప్పలకూలి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. ఈ విషయాన్ని గమనించిన తోటి కూలీలంతా వెంటనే వైద్య చికిత్సల కోసం స్థానిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంకు వెళ్లగానే అప్పుడు ఉపాధి కూలీ మృతి చెందాడని అక్కడి వైద్యులు ధృవీకరించారు. మృతునికి భార్య పి.గంగావతి,ఒక కొడుకు ఉన్నాడు. కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న పట్టె చిన్న రాముడు వడదెబ్బకు మృతి చెందడంతో ఆ కుటుంబానికి పెద్ద దిక్కును కొల్పోయింది. ఆ నాధగా మారిన ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని స్థానిక ఉపాధి కూలీలు కూటమి ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# ఉగ్రవాదులకు గుణపాఠం చెప్పాలి

**– ఆలూరు కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి చిప్పగిరి లక్ష్మీనారాయణ**



**ఆలూరు రూరల్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త**
పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి పిరికిపంద చర్య అని ఆలూరు కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి చిప్పగిరి లక్ష్మీ నారాయణ అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్ అండ్‌బి అతిథిగృహంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దాడిలోచనిపోయిన కుటుం బాలను కేంద్రప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఉగ్రవాదులకు తగిన గుణపాఠం చెప్పాలని డిమాండు చేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుతూ మృతుల కుటుంబీకులకు ప్రగాఢసాను భూతిని తెలిపారు. ఇటువంటి దాడులను నివారించడానికి ప్రవా దుల కట్టడి, పర్యాటకుల పరిరక్షణ కొరకు మరింత కట్టుదిట్టమైన భద్రతాచర్యలు చేపట్టాలని కేంద్రప్రభుత్వాన్ని డిమాండుచేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్‌నాయకులు లక్ష్మన్న, గోవిందు, మల్లికార్జున, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన దొర్నిపాడు నూతన ఎస్ఐ సత్యనారాయణ

**ఆళ్లగడ్డ, ఏప్రిల్ 25, ప్రభాతవార్తః**



ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని దొర్నిపాడు మండలానికి నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన సి సత్యనారాయణ శుక్రవారం ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ, భార్గవ్‌రాం దంపతులను మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపి పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం ఎమ్మెల్యే అఖిల ప్రియ నూతనంగా నియమితుడైన ఎస్ఐ సత్యనారాయణకు అభినందనలుత తెలిపారు.

# ఇసుకను అక్రమంగా తరలిస్తే కేసులు నమోదు చేస్తాం

**– తహసీల్దార్ రజనీకాంత్‌రెడ్డి, సీఐ అశోక్‌కుమార్**

**కౌతాళం, ఏప్రిల్25, ప్రభాతవార్త;**



ఇసుకను అక్రమంగా తరలిస్తే కేసులు నమోదు చేస్తామని తహసీల్దార్ రజనీకాంత్‌రెడ్డి, సీఐ అశోక్‌కుమార్ హెచ్చరించారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఇసుక రీచ్ కాంట్రాక్టర్లు, వర్కర్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తహసీల్దార్, సీఐ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను ప్రతిఒక్కరూ పాటించాలన్నారు. ఇసుకను అక్రమంగా తరలించినా, అమ్మినా అలాంటి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని హెచ్చరించారు. స్యాండ్ పాలసీ రూల్స్‌ను తప్పనిసరిగా పాటించాలన్నారు. ఈ సమావేశంలో ఇసుక రీచ్ కాంట్రాక్టర్లు, వర్కర్లు పాల్గొన్నారు.

# నంద్యాల టిడిపి నేత ఖండేశ్యామ్‌సుందర్‌లాల్ హత్యకు భారీ వ్యూహం

**– వ్యూహాత్మకంగా పక్కా ప్రణాళికతో హత్యకు కుట్ర**

**నంద్యాల, ఏప్రిల్ 25, ప్రభాతవార్త ప్రతినిధి**
నంద్యాల టిడిపి నేత ఖండె శ్యాంసుందర్‌లాల్ హత్యకు పక్కా ప్రణాళికతో భారీ వ్యూహం రూపొందించి విఫలమయ్యారు. నంద్యాలలోని ప్రముఖ యోగా సెంటర్ ప్రక్కన ఉన్న ఆటస్థలంలో కుటుంబంతో కలిసి శ్యామ్ ఉండగా ఏటు జెడ్ వెంకటేష్‌బాబు అనే వ్యక్తి శ్యామ్ సుందర్, ఇతరుల స్థలంపై వివాదం ఉంది అంటూ కరపత్రాలు పంచుతున్న సమాచారం శ్యాంకు అందింది. అటుగా వెళ్తున్న బింగుమళ్లశ్యాంకు సమాచారం అందడంతో యోగాసెంటర్ వద్దకు బింగుమళ్లశ్యాం, ఖండెశ్యాంలు చేరుకున్నారు. విషయం తెలిసిన యోగా గురువు ఆనంద్ గూరూజీ యోగసెంటర్ వద్దకు చేరుకున్నారు. ఈ క్రమంలో ముందుగా ఎటు జెడ్ వెంకటేష్‌బాబు వద్దకు శ్యామ్ సతీమణి చేరుకుంది. మహిళ పేర్లతో కరపత్రాలు పంచడం మంచిది కాదంటూ ప్రశ్నించింది. అప్పుడు తాను కాదు, తాము పంచుతామమని శ్యామ్ సతీమణిని దూషించారు. ఈ అంశంపై డ్రైవరు సతీష్



గౌరవంగా వ్యవహరించాలని సూచించారు. అప్పుడు వాచ్‌మెన్ కలుగజేసుకుని తాము ఏటుజెడ్ వెంకటేష్‌బాబు మనుషులం, అడిగేందుకు మీరు ఎవరు అంటూ మహిళ అని చూడకుండ డ్రైవర్ సతీష్‌పై దురుసుగా ప్రవర్తించే ప్రయత్నం చేశారు. ఇదే సమయంలో అక క్కడకు చేరుకున్న ఖండెశ్యామ్‌పై పెద్దబండరాయితో తలపై మోది హత్యచేయాలని వెంకటేష్‌బాబు యత్నించారు. అయితే ముందుగానే ఊహించిన శ్యాం ప్రక్కకు జరుగడంతో బండరాయి కాళ్లపై పడటంతో రెండు కాలివేళ్లకు బలమైన గాయాలై రెండు వేళ్ల ఫ్రాక్చర్ అయ్యాయి. ముందుగా ప్రైవేటు ఆసుపత్రిలో ప్రథమచికిత్స అనంతరం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఖండె శామ్ కౌన్సిలర్, ఆర్యవైశ్యనేత, ఎపియుడబ్ల్యుజె నాయకుడు కావడంతో హాస్పిటల్ వద్దకు నాయకులు, అభిమానులు చేరుకున్నారు. రాజకీయంగా ఎదుగుతున్న ఖండెశ్యామ్ ఎదుగుదలను చూసి ఓర్వలేక కొందరు ఆర్యవైశ్యులు వెంకటేష్‌బాబుకు ఆర్థికసాయం అందిస్తూ రాజకీయంగా దెబ్బతీసేందుకు కుట్ర పన్నుతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇందులో జిల్లా అధికారిణి భర్తతో పాటు నంద్యాలకు చెందిన వైకాపా సానుభూతిపరుడు రియల్ ఎస్టేట్ వివాదస్పద రియల్టర్ మున్సిపల్ కార్యాలయం వెనుక ఉన్న స్థలంపై కన్నేసిన హైదరాబాద్, నంద్యాల రియల్ మాఫియా ఈ స్థలంపై లక్ష కరపత్రాలు వెంకటేష్ బాబుకు కొరియర్ ద్వారా కొందరు చేరవేసినట్లు పోలీస్‌స్టేషన్లో వెల్లడించిన వెంకటేష్ బాబు తనయుడు. పోలీసు విచారణలో ఆసక్తికరమైన ఎన్నో అంశాలు బయటకు వచ్చే అవకాశముంది. ఈ అంశం ఎలాంటి మలుపు తిరుగుతుందో అన్న ఆసక్తిని రేపుతుంది.

# టిడిపినేత శ్యాంసుందర్‌లాల్‌ను పరామర్శించిన ఎన్ఎండి.ఫిరోజ్



**నంద్యాల, ఏప్రిల్ 25, ప్రభాతవార్త ప్రతినిధి**
నంద్యాల టిడిపి నాయకులు, 12వ వార్డు కౌన్సిలర్ ఖండెశ్యాంసుందర్‌లాల్‌పై కొందరు వ్యక్తులు దాడిచేయడంతో నంద్యాల ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకుని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి.ఫిరోజ్ శుక్రవారం హుటాహుటిన ఆసుపత్రికి చేరుకుని పరామర్శించారు. దాడికి గల కారణాలను శ్యాంసుందర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యపరమైన వివరాలను వైద్యుల ద్వారా తెలుసుకున్నారు. శ్యాంసుందర్‌లాల్ త్వరగా కోలుకుని పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ఫిరోజ్ ఆకాంక్షించారు.

# ఎఆర్ కానిస్టేబుల్ చిన్నికృష్ణ అత్మహత్య యత్నం

**నంద్యాల, ఏప్రిల్ 25,ప్రభాతవార్తప్రతినిధి**



జిల్లా కేంద్రమైన నంద్యాలలో ఎఆర్‌కానిస్టేబుల్ చిన్నికృష్ణ అత్మహత్య యత్నము చేశారు. ఈ రోజు ఉదయముఎ అత్మహత్యకు పాల్పడ్డారు ఈయన అత్మహత్యనకు కుటుంబ కలహాలా లేక ఇతర కారణాలా ఇంకా తెలియాల్సి ఉంది. ఈయన కొంత కాల ం మాజీ యంయల్ఎ శిల్పారవిచంద్రకిశోరురెడ్డి వద్ద విదులు నిర్వహించారు ప్రస్తుతము ఎఆర్‌లోనే ఉన్నాడు ఈయనను బందువులు ఒక ప్రవేటు అసుపత్రిలో చేర్పించి వైద్యము అందిస్తున్నారు. ప్రస్తుతము అతని పరిస్థితిని నిలకడగనే ఉందని బందువుల ద్వారా సమాచారము.

# ఉగ్రవాదుల దాడి అత్యంత హేయం

**– ఆలూరు టిడిపి ఇంచార్జి వీరభద్రగౌడ్**



**ఆలూరు రూరల్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త**
ఆలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జమ్ముకాశ్మీర్‌లోని బైనరస్ ప్రాంతంలో పర్యాటకులపై జరిగిన దాడిని ముక్తకంఠంతో ఖండించారు. , పర్యాటకులపై ఉగ్రవాదులు చేసిన దాడి హేయమైనదని స్పష్టం చేశారు. బాధిత కుటుంబాల వేదన కలచివేస్తోందని మరో సారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండ చర్యలు తీసుకోవాలని కేంద్రప్రభుత్వాన్ని కోరారు. మృతిచెందిన వారికి ఆలూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జి వీరభద్రగౌడ్ శుక్రవారం సంతాపం తెలిపారు. అనంతరం కర్నూలు జిల్లా తెలుగు యువత జిల్లా అధికారప్రతినిధి వాల్మీకి సురేంద్రనాయుడు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. యథావిధిగా గ్రీవెన్స్‌లో పాల్గొనగా నియోజకవర్గంలోని సమస్యలను ప్రజలు ఆయన దృష్టికి తెచ్చారు. సమస్యలపై వీరభద్రగౌడ్ సానుకూలంగా స్పందించి పలువురు అధికారులతో మాట్లాడి సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలూరు మండల కన్వీనర్ అశోక్‌యాదవ్, ఎబిసి చైర్మన్ బెల్డోనకిష్టప్ప, గుమ్మనూరు నారాయణ, తిమ్మయ్య, రాంనాథ్‌యాదవవ్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు. టిడిపి కార్యకర్తలు, క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇంచార్జిలు, వార్డు సభ్యులు, వివిధ హోదాల్లో ఉన్న నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరు కెవిఎస్ గ్రూప్ తయారుచేయాలని సూచించారు.

# రైతులకు ఇబ్బందులు కలుగకుండా కందులు కొనుగోలు చేయాలి



**కొత్తపల్లె, ఏప్రిల్ 25, ప్రభాతవార్తః**
గ్రామాల్లోని రైతులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా మార్క్‌ఫెడ్ ద్వారా త్వరగా కందులు కొనుగోలు పూర్తిచేయాలని నందా ్యల జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్ మార్క్‌ఫెడ్ సిబ్బందికి సూచించారు. ఆయన శుక్రవారంమండల పరిధిలోని దుద్యాల గ్రామంలో కందిపంట కొనుగోలు కేంద్రాన్ని అకస్మికంగా తనిఖీచేశారు. తనిఖీల్లో భాగంగా కందిపంట కొనుగోలుకు ఉండాల్సిన నాణ్యత ప్రమాణాలను మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ హరినాథ్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో జనవరి 21 నుంచి ఈనెల 22వరకు మార్క్‌ఫెడ్ ద్వారా 28 కొనుగోలు కేంద్రాల ద్వారా 6550 టన్నులు కనీస మద్దతు ధర రూ.7550లు కొనుగోలు జరిగిందన్నారు. ఆత్మకూరు, నందికోట్కూరు డివిజన్‌లో చాలమంది రైతుల పంట కోతలు జరుగుతున్నాయని మార్కెట్‌ధర తక్కువగా ఉండడంతో కొనుగోలు గడువు మే 30 వరకు పెంచామన్నారు.గ్రామంలో మద్దతు ధర కొరకు ఇంకా రిజిష్టర్ చేసుకొని రైతులు త్వరగా రిజిస్ట్రేషన్‌చేయాలని రైతుసేవా కేంద్ర సిబ్బందికి సూచించారు.ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలన్నారు. తహాశీల్దా ర్ ఉమారాణి, ఎంపీడిఓ మేరి, వ్యవసాయ సహాయ సంచాలకులు ఆంజనేయ, ఏవో మహేష్, ఎంపీపీ కుసుమలత, గ్రామ సర్పంచ్ శోభలత తదితరులు పాల్గొన్నారు.

# క్యాబిన్ పైన ప్రయాణం

**– కేసు నమోదు చేసిన పోలీసులు**



**కోవెలకుంట్ల, ఏప్రిల్ 25, ప్రభాతవార్త**
వాహనాల తనిఖలో భాగంగా పోలీసులు స్థానిక బనగానపల్లె జంక్షన్‌లో వాహనాలను శుక్రవారం తనిఖీ చేశారు. ఇందులో భాగంగా ప్రమాదకరంగా వెహికల్ పైభాగంలో క్యాబిన్‌పై ప్రయాణం చేస్తుండటంతో సంబంధిత డ్రైవర్‌పై కేసు నమోదు చేశారు. ఇలాంటి ప్రమాదకర ప్రయాణాలు చేయవద్దని ప్రయాణికులకు సూచించారు. వాహనాల డ్రైవర్లు ఇలా ప్రయాణికులను కా ్యబిన్ పై భాగంలో తీసుకువెళ్తే ఒకటి రెండు సార్లు కేసులు నమోదు చేస్తామన్నారు. మార్పురాకపోతే వాహనాలను సీజ్ చేయాల్సిందిగా రవాణాశాఖ అధికారులకు సిఫారసు చేస్తామని పోలీసులు హెచ్చరించారు.

# బంద్ విజయవంతం


**ఆదోని ఏప్రిల్ 25 ప్రభాతవార్త.**
పహెల్ గావ్, బైసారన్ లోయలో విహార యాత్రకు వెళ్ళిన హిందూ యాత్రికులు పాకిస్తాన్ ఉగ్రమూకల దాడిలో అసువులు బాసిన 28 మంది హిందూ బంధువులకు విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో అశ్రునివాళి తెలియజేయడం కోసం శుక్రవారం ఉగ్ర దాడిని నిరసిస్తూ పట్టణంలో వ్యాపార వాణిజ్య వర్గాల వారు విశ్వహిందూ పరిషత్ ఇచ్చిన పిలుపుమేరకు స్వచ్ఛందంగా బందు పాటించడమైనది మరియు తదుపరి విశ్వహిందూ పరిషత్ కార్యాలయము వద్ద సంతాపం శిబిరం ఏర్పాటు చేయడమైనది ఈ సంతాప శిబిరంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా మరియు నగర అధ్యక్షులు ఏ బసవన్న గౌడ్ మరియు ఎస్ ఈరన్న రావు జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ కాలురం పురహిద్ జిల్లా కోశాధికారి కొంగే పంపాపతి బిజెపి నాయకులు విట్టా




రమేష్ కుమార్ , మరియాని చెన్నబసప్ప కునిగిరి నీలకంఠ నాగరాజ్ గౌడ్ శ్రీనివాసచారి, సాయి గారు, మనోహర్ అయ్యగారు పట్టణ పుర ప్రముఖులు హిందూ బంధువులు పాల్గొన్నారు. సాయంత్రం 6:30 కు క్యాండిల్ ర్యాలీ కు పోలీసు వారి నుండి పర్మిషన్ ఇవ్వకపోవడం బాధాకరమైన విషయం అని తెలిపారు. మరియు సాయంత్రం నిర్వహించే అశ్రునివాళి తెలియజేయడం కోసం సంతాపం శిబిరం ఏర్పాటు చేయడమైనది మరియు పట్టణ ప్రజలు పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేశారు మరియు స్వచ్ఛందంగా బందు చేసి సహకరించిన వర్తక వాణిజ్య హోటల్ యజమానులకు ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ సినిమా థియేటర్లు పెట్రోల్ బంకులు క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ స్వర్ణకారులు మరియు తదితరులు అందరూ స్వచ్ఛందంగా బంద్ కొనసాగింది.

# మలేరియా నివారణ మనందరి బాధ్యత

**– వైద్యాధికారి కిరణ్‌కుమార్**




**గడివేముల, ఏప్రిల్25, ప్రభాతవార్త;** మలేరియా నివారణ మనందరి బాధ్యత అని గడివేముల పీహెచ్‌సీ వైద్యాధికారి కిరణ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం గడివేముల పీహెచ్‌సీలో మలేరియా దినోత ్సవం సందర్భంగా వైద్య సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు. మలేరియా ఎలా వ్యాపిస్తుందని, దాని నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి పాత పోలీస్‌స్టేషన్ వరకు ర్యాలీ చేపట్టి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ఏప్రిల్ 25వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా ప్రతియేటా ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇంటి పరిసరాలను ప్రజలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమకాటు వల్లే జబ్బులు వస్తాయని, దోమకాటుకు గురికాకుండా తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. రాత్రి వేళల్లో దోమతెరలను వాడాలన్నారు. నీటిని వేడి చేసుకుని తాగాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రంజిత కుమారి, సర్వేశ్వరరమ్మ, మహేశ్వరరెడ్డి, మనోహర్, రాజ్‌కుమార్, ల్యాబ్ టెక్నీషియన్, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

# తప్పిపోయిన మహిళను ఆచుకి కనుగొన్న అర్బన్ సిఐ రాము

**: ఆత్మకూరు పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు, మహిళలు**

**: సుమిత్రను సావిత్రమ్మ కుటుంబ సభ్యులకు అప్పగించిన పోలీసులు**

**ఆత్మకూరు,ఏప్రిల్25,ప్రభాతవార్త:**
ఆపద వచ్చిన మరుక్షణమే వెంటనే ప్రతి ఒక్కరు గుర్తు చేసుకునేది పోలీసులనే తప్పిపోయిన మహిళను క్షణాలలో ఆచూకి కనుగొని వెంటనే ఆ మహిళను కుటుంబానికి అప్పగించిన సంఘటన ఆత్మకూరు పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. అర్బన్ సిఐ రాముకు ఫిర్యాదు వెళ్లిన వెంటనే ఆ మహిళ ఆచూకి తెలుసుకునేందుకు రంగంలోకి దిగి రాత్రి పట్టణంలో పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో పాములపాడు మండల కేంద్రానికి చెందిన సావిత్రమ్మ అనే మహిళ తమ కుటుంబ సభ్యులతో కలసి పెళ్లికొడుకు నూతన వస్త్రాలు కొనుగోలు చేసేందుకు ఆత్మకూరు పట్టణానికి రావడం జరిగింది. కుటుంబ సభ్యులతో కలసి నూతన వస్త్రాలు కొనుగోలు చేస్తున్న నేపథ్యంలో ఒక్కషాప్ నుంచి మరో షాప్‌కు వెళ్లే



క్రమంలో ఒరిసా రాష్ట్రానికి చెందిన 20 సంవత్సరాల సుమిత్ర మహిళ సావిత్రమ్మ కొడలు తప్పిపోయిందని అర్బన్ సిఐ రాముకు పిర్యాదు చేయడం జరిగింది. స్పందించిన సిఐ రాము ఇద్దరు కానిస్టేబుల్ రవికుమార్, శ్రీనివాసులు సహాయంతో షాపింగ్ చేసిన ప్రాంతాలలో తనిఖీలు చేయగా వెంటనే పోలీసులు సుమిత్రను కనుగోని సావిత్రమ్మ కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా అర్బన్ సిఐ రాము మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో ప్రజా సమస్యలపై పోలీసులు నిత్యం అందుబాటులో ఉంటామని వివరించారు. ఏ సమస్య వచ్చిన క్షణాలలోనే తమ బందువులకు తెలిపే విదంగా కొత్త టెక్నాలాజితో గుర్తించడం జరుగుతుందని తెలిపారు. పట్టణంలో సీసీ కెమెరాల నిఘా ఉండడంతో ఆ మహిళను క్షణాలో గుర్తించిన్నట్లు వివరించారు. అనంతరం సావిత్రమ్మ కుటుంబ సభ్యులు ఆత్మకూరు పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. వీరి వెంటా ఏఎస్ఐ శంకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.